# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 21-03-2024 | సంపుటి: 17 | సంచిక: 11 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com


## అడ్డూఅదుపులేని బంగారం ధరలు

**అంతర్జాతీయ ప్రభావం కారణమంటున్న వ్యాపారులు**



న్యూఢిల్లీ,మార్చి20: అమెరికన్ సెంట్రల్ బ్యాంక్ సమావేశం నేపథ్యంలో డాలర్ విలువ పెరగడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి వెనక్కు తగ్గింది. ప్రస్తుతం, ఔన్స్ మిగతా 2లో..

## ఇన్‌స్టాగ్రామ్ సేవల్లో అంతరాయం

**గంట పాటు నిలిచిన ఇన్‌స్టాగ్రామ్ సేవలు**



న్యూఢిల్లీ,మార్చి20: ప్రముఖ సోషల్ మీడియా వేదికైన ఇన్‌స్టాగ్రామ్‌లో అంతరాయం ఏర్పడింది. సాంకేతిక కారణం చేత సర్వీసుల్లో ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో యూజర్లు అయోమయానికి మిగతా 2లో..


# తొలివిడత షురూ..

తొలివిడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

ఏప్రిల్ 19న జరిగే ఎన్నికలకు నామినేషన్లు షురూ

17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలు

మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు



న్యూఢిల్లీ,మార్చి20: ఏప్రిల్ 19న పోలింగ్ జరగనున్న లోక్‌సభ తొలి విడత ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ జారీతో బుధవారం నుంచే నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభం అయ్యింది. బీహార్ మినహా తొలి విడత లోక్‌సభ ఎన్నికలు జరిగే మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మిగతా 2లో..

## రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల ఘట్టం

**నోటిఫికేషన్ విడుదలతో హడావిడి మొదలు**

**ఆయా ప్రాంతాల్లో అధికారుల విస్తృత ఏర్పాట్లు**

చెన్నై,మార్చి20: రాష్ట్రవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ఈనెల 20న బుధవారం ప్రారంభం అయ్యింది. 39 లోక్‌సభ నియోజకవర్గాల్లో నామినేషన్ల స్వీకరణకు ఆయా ప్రాంతాల్లో అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. ఇదిలావుంటే ఉత్తర చెన్నై నియోజకవర్గంలో పోటీ చేయదలచిన అభ్యర్థులు ఓల్డ్ వాషర్‌మెన్‌పేట, నెం.62 బేసిన్ బ్రిడ్జి రోడ్డులోని ఎన్నికల అధికారి కట్టా రవితేజ కార్యాలయంలో నామినేషన్లు సమర్పించాలి. సౌత్ చెన్నై అభ్యర్థులు అడయారు, నెం 115 డాక్టర్ ముత్తులక్ష్మి రోడ్డులోని ఎన్నికల అధికారి ఎంబీ అమిత్ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేయాలి. అదే విధంగా సెంట్రల్ చెన్నై అభ్యర్థులు షెనాయ్‌నగర్ నెం.36బీ పుల్లా అవెన్యూలోని ఎన్నికల అధికారి కేజే ప్రవీణ్‌కుమార్ కార్యాలయంలో నామినేషన్లు సమర్పించాల్సి మిగతా 2లో..

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మోడీ అభినందనలు

అధ్యక్ష ఎన్నికల్లో మరోమారు విజయంతో ఫోన్‌కాల్

ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు కొనసాగింపునకు అంగీకారం

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి కూడా మోడీ ఫోన్

యుద్ధనివారణ చర్యలపై ఇరుదేశాల నేతల చర్చ



న్యూఢిల్లీ,మార్చి20: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఫోన్ కాల్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రష్యా ప్రజల శాంతి, పురోగతి, శ్రేయస్సును ఆకాంక్షించారు. ఇరువురు నాయకులు రానున్న రోజుల్లో భారత్, రష్యాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు. వారు రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలపై ప్రధానంగా చర్చించినట్లు మిగతా 12లో..



## రైతులంటే మీకెందుకింత చిన్నచూపు

కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

ఎకరాకు పదివేల పరిహారం చెల్లించాలి

మాజీమంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్

వందరోజుల పాలనలో సాధించిందేమీ లేదు

ఢిల్లీకి మూటలు మోయడంలోనే నేతల బిజీ

మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,మార్చి20: రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదని.. వడగళ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. దిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు తప్ప.. గల్లీలో రైతుల కన్నీళ్లు కనిపించవా? వాళ్ల ఆర్తనాదాలు వినిపించవా? ఎన్నికల గోల తప్ప.. ఎన్నో కష్టాలు పడుతున్న మిగతా 12లో..

## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్ ప్రమాణం

హాజరైన సిఎం రేవంత్, పలువురు మంత్రులు

హైదరాబాద్,మార్చి20: తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం ఝార్ఖండ్ మిగతా 2లో..



## ఎన్నికల ముందు ఉచిత హామీలపై పిల్

విచారణకు స్వీకరించిన సుప్రీం

న్యూఢిల్లీ,మార్చి20: ఏప్రిల్ 19 నుంచి ప్రారంభమయ్యే సార్వత్రిక ఎన్నికలకు ముందు కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచితాలను వాగ్దానం చేసే పద్ధతికి వ్యతిరేకంగా దాఖలైన పిల్‌ను గురువారం విచారణకు లిస్ట్ చేయడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. ఎన్నికల ముందు ఉచిత హామీలిచ్చే రాజకీయ పార్టీల ఎన్నికల చిహ్నాలను మిగతా 2లో..



## కాంగ్రెస్‌తో టచ్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

చేరికలు ఖాయమన్న సంకేతాలు

ఒకటిరెండు రోజులే అంటున్న విప్

హైదరాబాద్,మార్చి20: భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడం ద్వారా గతంలో కెసిఆర్ అనుసరించిన విధానంలో సాగాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. చాలామంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రకటించడంతో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా మారిపోయాయి. బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేల గురించి కాంగ్రెస్ నేతలు ఒక్కో సంఖ్య చెబుతున్నారు. మిగతా 12లో..



## పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఎకరాకు 25వేలు వెంటనే చెల్లించాలి

కరీంనగర్ ఎంపి బండి సంజయ్ డిమాండ్




సిరిసిల్ల,మార్చి20: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. వెంటనే పంట నష్టాన్ని గుర్తించి రైతులకు భరోసా ఇవ్వాలని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కేసీఆర్ లాగా రైతులను మోసం చేయొద్దన్నారు. సిరిసిల్ల జిల్లా రైతులను ఆదుకోవాలన్నారు. అప్పులు చేసి పంటలు వేశారని.. చేతికి వచ్చే సమయానికి వర్షం పాలైందని మిగతా 2లో..


## నేను బలమైన సీఎంని..

నీలాగా బలహీన పీఎంని కాదు

మోడీపై సిద్ధరామయ్య విమర్శలు

శివమొగ్గ,మార్చి20: కర్ణాటక సీఎం, కాంగ్రెస్ నేత సిద్ధరామయ్య ప్రధాని నరేంద్రమోడీ టార్గెట్‌గా విమర్శలు చేశారు. బీజేపీలో తిరుగబాటు నాయకులను అదుపు చేయలేని బలహీన ప్రధానిగా మిగతా 12లో..



# కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మందమర్రి , మార్చి 20(ప్రజాజ్యోతి) : కురుమ సామాజిక వర్గానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంచిర్యాల జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు గుంట శ్రీశైలం విజ్ఞప్తి చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంగా గాంధారి వనంలో కురుమ కార్పొరేషన్ ఏర్పాటుకు బుధవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుంట శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్పొరేషన్ గురించి గొర్రెలపై కుల వృత్తి కలిగి పూర్తి హక్కుల ఉన్నట్టువంటి కురుమలకు వేరే సామాజికవర్గంతో పొత్తు పెట్టి దూరం చేయకుండా, గొర్రెల పోషణ జీవనా ధారంగా ఉన్నట్టువ ంటి కురుమలకు కురుమ కార్పొరే షన్ ఇవ్వాలిసిందిగా కోరా రు. ఈ విషయమై రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మె ల్సీ యెగ్గే మల్లేశం, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ల ద్వారా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సమావేశం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొంగొండ మధు, యువత అధ్యక్షులు వేనంక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కోరే రంజిత్, కొక్కెర చంద్ర శేఖర్, ప్రచార కార్యదర్శి పెద్దల సత్యం, కార్యదర్శులు బెల్లంపల్లి నియో జకవర్గ ఇంచార్జి చిర్రం రమేష్, కార్యదర్శులు ఎల్కాపల్లి వెంకటేష్, కట్ల చంద్రశేఖర్, కాళీ ప్రకాష్, జుంజి ఎల్లయ్య, మీసా కుమార్, మండల అధ్యక్షులు దేవా మల్లికార్జున్, వెంగల కుమారస్వామి, బైరీ సత్యనారా యణ, నాయ కులు కొంగొండ సత్యనారాయణ, జుంజి తిరుపతి, జడ కుమారస్వామి, కర్రె రాజయ్య, పెద్దల శివలింగు, జడ భీరేష్, సౌద భీరయ్య, దుర్కి మల్లయ్య, కులస్తులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు, క్లీనర్ల వేతనాలు పెంచాలి



మందమర్రి , మార్చి 20(ప్రజాజ్యోతి) : సింగరేణి సంస్థ మందమర్రి ఏరియాలో పని చేస్తున్న డ్రైవర్లు, క్లీనర్ల వేతనాలను వెంటనే పెంచి సమస్య లు పరిష్కరిం చాలని బెల్లంపల్లి రీజి యన్ ఏఐటీయుసీ అధ్యక్షులు భోగే ఉపేందర్, ప్రధాన కార్యదర్శి మిట్ట పల్లి పౌలు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 2024 మార్చి 20 నుంచి కార్మికుల వేతనాలు పెంచి సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ నిరవధిక సమ్మె చేపట్టడం జరిగి ంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లకు కనీస వేతనం రూ. 32 వేలు, క్లీనర్లకు కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించాలని అన్నారు. అలాగే ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ సౌకర్యం కల్పించాలని, ప్రతినెల 10వ తేదీకి వేతనాలు చెల్లించా లని అన్నారు. సింగరేణి సంస్థకు వేల కోట్లు లాభాలు రావ డంలో కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికులు అత్యంత కీలక పాత్ర పోషిస్తు న్నారని కార్మిక చట్టాలు అమలు చేయ కపోవడం వలన కార్మికులు శ్రమ దోపిడికి గురవుతు న్నారని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికుల వేతనాలు పెంచాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో కార్మికులు కుమార్, శ్రీశైలం, రవి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జిఎం కార్యాలయంలో అవగాహన సదస్సు



మందమర్రి(ప్రజాజ్యోతి)మార్చి 20 మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఐటి డిజిఎం పి. హరిశంకర్ రావు (కార్పొరేట్) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీటిసి శిక్షణల కోసం, ఐఎంఈ, పిఎంఈ లకు ఆన్లైన్ లో అభ్యర్థనపై అవగాహన, శిక్షణ సమావేశాన్ని మందమర్రి ఏరియా సేఫ్టీ ఆఫీసర్లు, సంక్షేమ అధికారులు, ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్, విటిసి అధికారు లకు, హాస్పిటల్ సిబ్బందికి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, బి.రేష్మ డివై మేనేజర్ ఐటి, నాగ దీప డివై మేనేజర్ ఐటి, కె.రఘు కుమార్ బిపిఏ రీజినల్ సేఫ్టీ జిఎం, ఎస్. శ్యాంసుందర్ పర్సనల్ మేనేజర్, విటిసి మేనేజర్ శంకర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్లు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన



నేరడిగొండ మార్చి 20 (ప్రజాజ్యోతి ): బుదవారం మండలంలోని కుంటాల కే, గ్రామంలో నిర్వహి స్తున్న వ్యవసాయ భూముల సారవంతం కొరకు మట్టి కట్టలను మండల అభివృద్ధి అధికారి రాజు వీర్, పరిశీలించాడని ఏపీవో వసంత్ రావు, పేర్కొన్నారు, అనంతరం ఉపాధి హామీ కూలీల తో మాట్లాడుతూ ఎండలు ముదురుతున్నాయి చల్లదనం లో పనిచేయా లని అన్ని పని దినాలు ప్రతి ఒక్కరు పూర్తి చేయాలని , మట్టి కట్టల ద్వారా వరద నీరు, భూమిలోనే ఇంకి సారవంతంగా తయారవు తుందని, తద్వారా భూమి అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు, ఎంపీడీవో వెంట ఏపీవో వసంతరావు, స్థానిక క్షేత్రస్థాయి సహాయకులు, పంచాయతీ సెక్రటరీలకు పలు సూచనలు చేశారని పేర్కొన్నారు.

# ఏప్రిల్ 3న దొడగుంటపల్లిలో చంద్రారెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్



వనపర్తి, మార్చి 20 (ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లా పెద్దమందడి మండల పరిధిలోని దొడగుం టపల్లి గ్రామంలో ఏప్రిల్ 3వ తేదీన మాజీ సర్పంచ్ కుప్పిరెడ్డి వరలక్ష్మి భర్త కుప్పిరెడ్డి చంద్రారెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహి స్తున్నట్లు ఆయన కుమారుడు కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి తెలిపా రు. ఓపెన్ టూ ఆల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహి స్తున్నారు. ఏప్రిల్ 2వ తేదీ వరకు టోర్నమెంట్లో పాల్గొనే జట్లు రూ.7 వేలు ఎంట్రీ ఫీజు చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకో వాలని, అదే రోజు డ్రా తీయడం జరుగుతుందని ఆయ న పేర్కొన్నారు. ప్రథమ విజేతకు షీల్డ్తో పాటు రూ.లక్ష పదివేల నగ దు, రెండవ విజేతకు షీల్డ్, రూ.70 వేల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు గ్రామానికి చెందిన ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు అన్నారు. టోర్నమెం ట్లో పాల్గొనే క్రీడాకా రులకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని కుప్పిరెడ్డి అశోక్రెడ్డి, ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు తెలిపారు.

# మహిళ హక్కులకై ఉద్యమించండి

ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కే లక్ష్మి.




నిర్మల్ మార్చ్ 20 ( ప్రజా జ్యోతి ). మార్చి1 నుండి 30 వరకు ర్యాలీలు, సభలు, సదస్సులు జరపాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగాప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కే లక్ష్మి మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినం అంటే సంబరాలు, ఉత్సవాలు జరుపు కోవడం కాదు. ముగ్గుల పోటీలు, ఆటలపోటీలు నిర్వహించుకోవడం అంత కంటే కాదు. మార్చి 8 అంటే మహిళల ధిక్కార పతాకం. తరతరాలుగా చెమట చుక్కల్ని అదృశ్య శక్తులు హరిస్తున్నపుడు కనుకొలకుల్లోని నీటి చుక్కల్ని కత్తులుగా మలిచి మహిళలు సంఘటితంగా పోరాడిన రోజు. శ్రమ విభజన జరిగినప్పటి నుండి కాలాలతోపాటు కడగండ్లను భరిస్తూ, గనుల్లో కారా?నాల్లో రక్తాన్ని, స్వేదాన్ని చిందిస్తూ స్వేచ్ఛా సమానత్వం కోసం, పిడికెడు ఆత్మ గౌరవం కోసం మహిళలు పోరు పిడికిళ్ళెన రోజు. అసమాన చీకట్లను చీల్చుకుంటూ వెలుతురు మార్గం కోసం యుద్ధం ప్రకటించిన రోజు మార్చి 8.అంతర్జాతీయ మహిళా దినం మార్చ్ '8' ప్రకటించి నేటికి 114 సంవత్సరాలు అయింది. తమపై సాగుతున్న శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా, మెరుగైన పరిస్థితుల కోసం, కనీస సౌకర్యాల కోసం, మీటింగ్ పెట్టుకునే హక్కు కోసం, పురుషులతో పాటు యూనియన్లో తమకి కూడా భాగస్వామ్యం కల్పించాలని, ఓటు హక్కు కావాలని నినదిస్తూ మహిళా కార్మికులు మహత్తర పోరాటాలు చేశారు అన్నారు.త్యాగాలు చేసి 8 గంటల పని దినాన్ని, వేతన పెంపుదలను, మరికొన్ని హక్కులను సాధించుకున్నారు. అమెరికా, రష్యా, యూరపులో వారు చేసిన అసాధారణ పోరాటాలకు 'సంకేతంగానే మార్చి' 8' ని అంతర్జాతీయంగా ప్రతి ఏటా పోరాట స్ఫూర్తితో జరపాలని 1910 లో డెన్మార్క్ రాజధాని కోపెన్హాగెన్లో నిర్వహించిన రెండో అంతర్జాతీయ సోషలిస్టు సదస్సులో ఏకగ్రీవంగా అంగీకరించారు. అప్పుడి నుండి మార్చ్ '8' ని అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంగా, హక్కుల సాధన కోసం అనేక దేశాలో పాటించడం మొదలెటా ్టరు.ఈ దేశంలో మొదటి నుండీ మార్చి 8ని కమ్యూనిస్టు, విప్లవ మహిళా సంఘాలు పోరాట స్ఫూర్తితో నిర్వహి స్తున్నాయి. పోరాడి సాధించుకున్న విజయాలకు సంకేతంగా, భవిష్యత్తులో చేపట్టవలసిన పోరాటాలకు, కర్తవ్యాలను రూపొందించు కోవడానికి ప్రతి సంవత్సరం ఏదో ఒక అంశంపై మార్చి 8ని జరపాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) మంచిర్యాల జిల్లా ఆర్గనైజేషన్ కమిటీ పిలుపు నిస్తూ వస్తుంది. ఇందులో భాగంగానే 2024 లో "రాజ్యాంగ హక్కులను ధ్వంసం చేస్తూ, మహిళల హక్కుల్ని కాలరాస్తున్న బిజెపి దాని మిత్రపక్షాలకు వ్యతిరేకంగా పోరాడుదాం" అనే నినాదంతో కాలరాయబడుతున్న మహిళల హక్కులు: స్త్రీలపై హింస, దోపిడీ, అణిచివేత చరిత్ర పొడవునా కొనసాగుతూనే ఉంది అన్నారు.

అయితే బిజెపి అధికారానికి వచ్చిన తర్వాత మహిళలపై పురుషాధిపత్యాన్నీ, కుటుంబ హింసనూ, అణిచివేతను సనాతన హిందూ సంస్కృతిలో గొప్పదిగా బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులు చూపుతున్నారు. స్త్రీకి చట్టబద్ధంగా వున్న వివాహస్వేచ్ఛను నిరాకరిస్తున్నారు. పరువు హత్యల ను సమర్థించే సంస్కృతిని పెంచి పోషిస్తు న్నారు. మహిళలకు రక్షణ గా వున్న 498ఏ లాంటి చట్టాలను నీరుగారుస్తున్నారు. ఎక్కువ మంది పిల్లల్ని కనాలనీ, కుటుం బాలకు, పురుషులకు సేవచేయ డమే హిందూ సాంప్రదాయ అంటూ ఎగ్రవీగే బీజేపీ మతోన్మాదం చర్యలను ప్రతిఘటిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్తవ్వ, గంగామణి , ఎస్ లక్ష్మి ,రేష్మ తదితరులు పాల్గొన్నారు.




# భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్టాపనకు హాజరైన జడ్పిటిసి ల ఫోరం జిల్లా అధ్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి



నిర్మల్ మార్చ్ 20 ( ప్రజా జ్యోతి )

బుధవారం రోజున సారంగాపూర్ మండలంలోని తాండ్ర. జి గ్రామంలో జెడ్పిటిసిల పోరం జిల్లా అధ్యక్షులు సారంగాపూర్ జెడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి హాజరై కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు మార్కండేయ ఆలయం లో పూజలు చేసినారు అలాగే పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్ కూడ పూజలు చేసినారు జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి, దశరథ్ రాజేశ్వర్ లకు మార్కండేయ ఆలయం లో శాలువాతో సన్మానం చేసి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమం లో తాండ్ర జి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఉమ మధుకర్, పద్మశాలి సంఘము నాయకులు పద్మనాభం దయానంద్,గోవర్ధన్, భూమేష్, రమేష్, పోశెట్టి,శేఖర్, రాజేశ్వర్,నరేష్, రాం,కాశీరం తాండ్ర. జి గ్రామ పద్మ శాలి కులస్తులు నాయకులు పాలేపు నర్సయ్య, నిర్మలరమేష్,గంగారావు, ప్రసాద్ సారంగాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ యూవజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ పౌష్టికాహార కార్యక్రమం

నేరడిగొండ మార్చి 20 (ప్రజా జ్యోతి):



బుధవారం మండల కేంద్రంలోని దర్బ తాండ గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో గ్రామీణ ఆరోగ్య పరిశుభ్రత పౌష్టికహారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాలలో గర్భిణీ స్త్రీలు పిల్లలలో రక్తహీనత గర్భం దాల్చిన గర్భనిలు రెండు సంవత్సరాల బిడ్డ యొక్క పోషణ స్థాయి, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత, పోషక విలువలతో కూడిన హారాన్ని తీసుకోవాలని, ప్రతిరోజు అంగన్వాడి కేంద్రంలోనే సంపూర్ణ భోజనం చేయాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, ఆర్ బి ఎస్ కే టీం వారు, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్త, తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి
- రాష్ట్ర నామినేటెడ్ చైర్మన్ లను బోయలకు కూడా ఇవ్వాలి
- ఎమ్మెల్యే మేఘా రెడ్డికి వినతి పత్రం అందజేసిన వాల్మీకి బోయలు

వనపర్తి టౌన్, మార్చి 20(ప్రజా జ్యోతి):



రాష్ట్ర ప్రభుత్వం చేసిన కొత్త కార్పొరేషన్ లో వాల్మీకి బోయ కార్పొరే షన్ కూడా చేర్చాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిని తన నివాసంలో బుధవారం బోయ ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఉమ్మల రాములు వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయు డు, కమిటీ బోయ మురళి, సింగోటం నాయుడు తదితరులు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరే షన్ లో వాల్మీకి కార్పొరేషన్ లేకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం కెసిఆర్ మాకు ఎస్టీ హోదా కచ్చితంగా కల్పిస్తామని మమ్ములను నట్టేట ముంచి తీవ్ర ద్రోహం చేశారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంటనే స్పందించి మీ సమస్యను వాల్మీకి కార్పొరేషన్ గురించి వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ మేనిఫె స్టోలో కూడా పెట్టారనీ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. ఈ సందర్భంలో వాల్మీకి బోయ ఐక్యకరచరణ సభ్యులు, రఘుపతి నాయుడు, బుడ్డన్న అంజి, రవి నాయు డు, బాలస్వామి నాయుడు, ఎద్దుల రవి నాయుడు, బాలస్వామి, గుజ్జుల రమేష్, మండ్ల గోపాల్, సురేష్ సంజన నాయుడు, వెంకటేష్,వినయ్,శివశంకర్,రాములు చందు,లక్ష్మయ్య, వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం పట్టివేత

## నిర్వాహకుడిపై కేసు నమోదు

నేరడిగొండ మార్చి 20 (ప్రజాజ్యోతి ): మండలంలోని కుప్టీ గ్రామంలో బుధవారం ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా పదమూడువేల ఐదువందల ముప్పై రూపాయల విలువగల మద్యం పట్టుబడిందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు, పట్టుబడిన మద్యం స్వాధీనం చేసుకొని బెల్టు షాపు నిర్వహిస్తున్న నిర్వాకుడు శ్రీధర్, పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

# మట్కా నిందితుడి అరెస్ట్

**సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్**

**రూ 4330/- నగదు, మట్కా చిట్టీలు స్వాధీనం**

**ఆదిలాబాద్ రెండో పట్టణ పో లీస్ స్టేషన్ లో కేసు నమోదు**



ఆదిలాబాద్ బ్యూరో మార్చి 19, (ప్రజాజ్యోతి) జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యక లాపాలు పూర్తిగా రూపు మాపలనే జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ని బృందం మంగళవారం సాయంత్రం స్థానిక ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్షిద్ నగర్ ఏరి యా లో మట్కా నిర్వహిస్తున్నా రని విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి నిందితుడు అబ్దుల్ సలాం మట్కా నిర్వ హిస్తుండగా సంఘటనా స్థలం లో పట్టుపడ్డాడని తెలియజేశా రు. ఇతని వద్ద మట్కా చిట్టీలు, రూ 4330/- నగదు స్వాధీనం చేసుకొని ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యక లాపాల రూపుమాపడ మే లక్ష్యంగా సిసిఎస్ బృందం 24 గంటలు అప్రమత్తతో విధులు నిర్వర్తిస్తుందని, జిల్లాలో ఎటువంటి సమాచారానైనా పి చంద్రశేఖర్ సిసి ఎస్ ఇన్స్పెక్టర్ 8712659965 నంబర్కు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందిం చవచ్చని, సమాచారం అందిం చిన వారి వివరాలను గోపంగా ఉంచబడతాయని తెలి య జేశారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాధారణ లోకసభ ఎన్నికలకు సర్వం సిద్ధం

**: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**

**పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పాత్రికేయుల సహకారం ఎంతో అవసరం**

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 20 :

సాధారణ లోకసభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పాత్రికేయులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి బి. యం. సంతోష్ కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నాగర్ కర్నూల్ సాధారణ లోకసభ ఎన్నికల నిర్వహణపై పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,భారత ఎన్నికల కమిషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని,ఎన్నికలకు సంబంధించి గజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని,ఏప్రిల్ 25వ,తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ,ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుం దని,మే 13న పోలింగ్, జూన్ 4న, కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఓటరు జాబితా ప్రకారం 243353 మంది పురుషులు, 251573 మంది మహిళలు, 19 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు మొత్తం 494945 మంది ఓటర్లు ఓటరు జాబితాలో ఉన్నారని తెలిపారు. 97 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 85 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి మాత్రమే ఎన్నికల కమి షన్ ఆదేశాల మేరకు హోమ్ ఓటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు తెలియజేశారు.



జిల్లాలో ఎన్నికల నిర్వహణకు గద్వాల నియోజకవర్గంలో 303, అలంపూర్ నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గద్వాలలో 161,అలంపూర్ లో 146 ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.ఎస్ ఎస్ టి,వి ఎస్ టి,ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేసి అక్రమంగా నగదు మద్యం రవాణా చేయకుండా అరికట్టడం జరుగు తుందన్నారు. సరిహద్దు ప్రాంతాలలో అక్రమాలు జరగ కుండా నివారించేందుకు గద్వాలలో మూడు చెక్ పోస్టు లు, అలం పూర్ లో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడే వారిపై సి - విజిల్ ద్వారా ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని, వచ్చిన ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఇప్పటి వరకు ఐదు ఫిర్యాదులను స్వీకరించినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఈవీఎంలు, వివిప్యాడ్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎన్నికలలో భాగంగా ర్యాలీలు ఇతర కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు పొలిటికల్ పార్టీలు సువిధ ఆప్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే రెండు రోజులలో అనుమతించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగమంతా ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ఈవీఎం లు,ఎన్నికల సిబ్బందికి రాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరుగుతుందన్నారు.గత శాసనసభ ఎన్నికలను నిర్వహించిన అనుభవంతో, పార్లమెంటు ఎన్నికలను కూడా ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలలో భాగంగా నామినేషన్ల కౌంటింగ్ ప్రక్రియ నాగర్ కర్నూల్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదయ్యే విధంగా మీడియా ప్రతినిధులు సహకరించాలన్నారు.ఇది నిరంతర ప్రక్రియ అని ఫామ్ - 6 ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. స్వీప్ ప్రచార కార్యక్రమాల ద్వారా కూడా పెద్ద ఎత్తున ఓటరు నమోదు పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.జిల్లాలో డూప్లికేట్ ఓటర్లను గుర్తించి దాదాపుగా తొలగించడం జరిగిందని తెలియజేశారు. ఓటు హక్కు కలిగి ఉన్నవారు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని సూచించారు. ప్రభుత్వం తరఫున అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుం దని,ఓటర్లు కూడా తమ ఓటు హక్కు విని యోగించుకునేందుకు ముందుకు రావాలన్నారు. సజా వుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరిం చాలని కోరారు. సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి మొహమ్మద్ అరిఫుద్దీన్, ఎలక్షన్ సూపరింటెం డెంట్ నరేష్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపీకి దూరమవుతున్న బీ.సీలు

**అసెంబ్లీ ఎన్నికలలో కొండ ప్రశాంత్ రెడ్డి....**

**పార్లమెంటు ఎన్నికలలో డీ.కే అరుణ**

**రెడ్డిలకు అగ్ర పీఠం..... బీ.సీ లను అనగదొక్కే ప్రయత్నం...**

**దేవరకద్ర నియోజకవర్గంలో బీ.సీ నాయకుల రాజీనామాలు**

**ప్రచారంలో కనిపించని ఎగ్గని నర్సింలు, దేవరకద్ర బాలన్న....**

**సమన్వయ లోపంతో గెలుపుకు దూరమవుతున్న అరుణమ్మ....**

దేవరకద్ర, మార్చి 20 (ప్రజాజ్యోతి)

దేవరకద్ర నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి బీసీలు దూరమవుతున్నారా... సమన్వయ లోపంతో గెలుపుకు అరుణమ్మ దూరం అవుతుందా.... అంటే ఇటీవల జరుగుతున్న పరిణామాలను చూస్తే నిజమే అనిపిస్తుంది. బిజెపి దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థి డి.కే అరుణ బీసీలను అణగదొక్కాలని చూస్తున్నారని, రెడ్డి వర్గానికి పెద్దపీట వేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. వీరిద్దరి వైఖరికి నిరసనగా ఇటీవల దేవరకద్ర, అడ్డాకుల, కౌకుంట్ల, మండలాలలో బీసీ సామాజిక వర్గానికి చెందిన జిల్లా, మండల, గ్రామ స్థాయి బిజెపి నాయకులు పార్టీకి కాకుండా తమ పదవులకు రాజీనామాలు చేశారు. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలలో కొండ ప్రశాంత్ రెడ్డి బీసీలను దూరం చేయటంతో ఓటమి పాలయ్యారని, ప్రస్తుతం మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ జిల్లా, మండల స్థాయి బీసీ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వటం లేదని, బీసీలను దూరం చేశారని కార్యకర్తలు విమర్శిస్తున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీకి స్వచ్ఛందంగా సేవలు అందించడమే కాకుండా వివిధ మండలాలలో ఓటు బ్యాంకును పెంచి గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ధర్నాలు, నిరసనలు వ్యక్తం చేసి పోలీస్ కేసులను ఎదుర్కొన్నామని పలువురు నాయకులు గుర్తు చేశారు. దేవరకద్ర అసెంబ్లీ, మహబూబ్నగర్ పార్లమెంటు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా అధిష్టానం ఎవ్వరికీ సీటు కేటాయించిన పార్టీ అభివృద్ధికి, అభ్యర్థి గెలుపుకు బిజెపి బీసీ కార్యకర్తలము అందరం ఐక్యంగా పనిచేస్తామని గతంలో ప్రకటించామని, దేవరకద్ర నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా ఇటీవల జరిగిన ఎన్నికలలో కొండ ప్రశాంత్ రెడ్డికి సీటు కేటాయించిన అభ్యర్థి మాత్రం జిల్లా, మండల స్థాయి బిసి నాయకులను కలవకుండా తన ప్రచారం చేసుకుంటూ వెళ్లారని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ సైతం అదే పద్ధతి అవలంబిస్తున్నారని, కిందిస్థాయి కార్యకర్తలను నాయకులను విస్మరిస్తున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీ.సీ లలో క్యాడర్ ఉన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులైన ఎగ్గని నర్సింలు, దేవరకద్ర బాలన్న, మహబూబ్నగర్ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ లు గడిచిన అసెంబ్లీ, ప్రస్తుతం నిర్వహించబోయే పార్లమెంట్ ప్రచారంలో కనిపించడం లేదు. జిల్లాలో బిజెపి బీసీ నాయకుల మద్దతు లేకుండా డీకే అరుణమ్మ గెలుస్తుందా...అని పలువురు నేతలు ప్రశ్నిస్తున్నారు. దేశంలో నరేంద్ర మోడీ చరిష్మా నడుస్తున్న ఈ సమయంలో అభ్యర్థులు సమన్వయం లేకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్ల ఓటమి పాలయ్యే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా డీకే అరుణమ్మ తన పద్ధతి మార్చుకొని దేవరకద్ర నియోజకవర్గంలోని వివిధ మండలాలలోని బీసీ నాయకులను సమన్వయం చేసుకుంటూ ప్రచారం నిర్వహిస్తే తప్పకుండా గెలిపిస్తామని కార్యకర్తలు, నాయకులు పేర్కొంటున్నారు.

# బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరికలు



జడ్చర్ల మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జడ్చర్ల నియోజకవర్గం ఊరుకొండ మండలం, మిడ్జిల్ మండలానికి చెందిన బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ధర్మేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి జడ్చర్ల నియోజకవర్గ బిఆర్ఎస్వి ఇంచార్జ్ మిడ్జిల్ మండల జేఏసీ కన్వీనర్ మామిడ మాడ భాస్కర్తో పాటు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహబూబ్ నగర్ లోక్ సభ బిజెపి అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో బిజెపిలో చేరారు. వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ బీసీ కమిషన్ చైర్మన్ తల్లోజు ఆచారి, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గ ఇంచార్జ్ ప్రబారి అజయ్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 20 (ప్రజాజ్యోతి):




నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణా మండలం హిందూపూర్ గ్రామంలోని స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి వారి వారి తరగతులలో తమ తోటి విద్యార్థులకు చాలా చక్కగా ఎంచుకున్న పాఠ్యాంశాలను బోధిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాధికారిగా ప్రవీణ్ కుమార్,మండల విద్యాధికారిగా మధు, ప్రధానోపాధ్యాయులుగా అఖిల్ వ్యవహరించగా అనిత,లక్ష్మి,త్రివేణి,దివ్య, కావేరి,చైత్ర,మహాలక్ష్మి, స్వాతి, అమృత, గాయత్రి, అనిత,సుహాన్, హర్ష వర్ధన్,తరుణ్,పరుశురాం, మహేష్,లింగప్ప ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించడం జరిగింది. అన్ని వృత్తుల వారిని తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తి అని అందుకే మేమందరం ఉపాధ్యాయులుగా నియామకమై విద్యార్థులకు చక్కటి పాటలు బోధించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ఈ ఒక్క రోజు ఉపాధ్యాయ వృత్తిలో మా తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఆనందాన్ని మేమందరం పొందా మని విద్యార్థులు వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇట్టి స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ఆర్ అజ య్ మరియు ఉపాధ్యాయులు మీరా కులకర్ణి, జ్యోతి, హనుమదాసు, ఉమేశ్వర్ ,ప్రశాంతి, కుమారి కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలకు బేటి బచావో బేటి పడావోపై అవగాహన


వనపర్తి టౌన్, మార్చి 20(ప్రజాజ్యోతి):



ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చదివించి ఉద్యోగ అవకాశాలు కలిగే విధంగా ఎదగనిస్తే వారు ఇంటినే కాకుండా రాష్ట్రాన్ని దేశాన్ని పాలించే వారిగా తయారవుతారనీ మహిళా సాధి కారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శ్రీ వాణీ అన్నా రు. మహిళా శిశు సంక్షేమ శాఖ లోని మహిళా సాధికారత కేంద్రం వారు బుధవారం వనపర్తి జిల్లాలోని పెద్ద గూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో ఆడపిల్ల ఉండడం వల్ల ఆ ఇల్లు చాలా అందంగా ఉంటుందనీ పేర్కొన్నారు. గ్రామంలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, ఎవరైనా చిన్నవ యసులోని పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే 1098, మహిళలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఏ సమయం లోనైనా 181, వృద్ధులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు 14567 ఈ టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని వారు తెలిపారు. సమా చారం అందించడం ద్వారా ఒక వ్యక్తిని ఒక కుటుంబాన్ని సమస్యల్లో నుంచి బయట వేసిన వారు అవుతారని అన్నారు. సమాచారం అందిం చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎలాంటి సందేహాలు, భయ పడా ల్సిన అవసరం లేదని కళాజాత కళాకారుల బృం దంలోనీ కృష్ణ, సువర్ణ, రాధ ఆట పాటలతో వారు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలి స్టులు శ్రీవాణి, సలోమి, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షి యల్ లిట్రసి సుమ, కళాజాత కళాకారులు, ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**జిల్లాలోని 33 పెట్రోల్ పంపులలో మూత్ర శాలలు,మరుగు దొడ్లు ఉన్నాయా లేదా ?**



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి20:

నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం కలెక్టరేట్లోని తన చాంబర్ లో పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సారి ఖరీఫ్ లో వరిసాగు అంచనా,దిగుబడి గురించి ఆ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో ఎన్ని వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారని అడిగారు.జిల్లాలోని 33 పెట్రోల్ పంపులలో వినియోగదారుల కోసం మూత్ర శాలలు, మరుగు దొడ్లు ఉన్నాయా లేదా ? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,సివిల్ సప్లై డిఎం దేవదాస్,డిఎస్ఓసుదర్శన్ పాల్గొన్నారు.

# జడ్చర్ల నియోజక వర్గంలో మాజి మంత్రి లక్ష్మారెడ్డి పర్యటన



జడ్చర్ల మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )

నియోజకవర్గంలో బుధవారం మాజీ మంత్రి, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా పలు ప్రారంభోత్సవాలు, వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.జడ్చర్ల మండలం మాచారం గ్రామంలో చలివేంద్రం ప్రారంభించారు. జడ్చర్ల మండలం కొడ్గల్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త నయీం, బూరుగుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లను పరామర్శించారు.దేవిదంగా పెద్ద ఆదిరాల గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభంతో పాటు నసురుల్లబాద్ గ్రామంలో వివాహ కార్యక్రమంలో పాల్గొని వదువరులను ఆశీర్వదించారు.అనంతరం మిడ్జీల్ మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# రెండవ రోజు ఎం.వి రామన్ పాఠశాలలో సైన్స్ ప్రదర్శనలు

ఆత్మకూరు ప్రజాజ్యోతి మార్చి 20



ఆత్మకూరు పట్టణంలోని ఎన్విరామన్ పాఠశాలలో 35వ వార్షిక వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం పాఠశాలలో విద్యార్థులు 615 సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలను ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధి నరేంద్ర గౌడ్ తిల కించారు. పాఠశాలల్లో ఏర్పా టు చేసిన విజ్ఞాన ప్రదర్శనలు చూసి ఆయ న ఇంటర్నే షనల్ బుక్ ఆఫ్ రికా ర్డులో పాఠశాలకు స్థానం కల్పిం చారు. ఇంత తక్కువ సమయంలో విద్యార్థులు ప్రతిపక్షు ఇవ్వడం పట్ల ఆయన వారిని అభినం దించారు. ప్రిన్సిపల్ అండ్ సి చైర్మన్ శ్రీధర్ గౌడ్ లకు ఆయన రికార్డులను అందజేశారు. ఈ సందర్భం గా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ తమ పాఠశాలకు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సాయంత్రం పాఠశాల ఆవరణలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



మహబూబ్ నగర్ మార్చి 20 ( ప్రజాజ్యోతి బ్యూరో )

జిల్లా కేంద్రంలోని ఎంబిసి ఒకేషనల్ జూనియర్ కళాశాల ను బుధ వారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కళాశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, కళాశాల ప్రిన్సిపాల్ తిమ్మోతి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ ఆంద్రూ ఎలియాస్, ఎంబిసి హైస్కూల్ హెడ్ మాస్టర్ జగదీశ్వర్ రెడ్డి, చిన్న రాజు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సిఐ.చంద్ర శేఖర్



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 20 (ప్రజా జ్యోతి):

ఆటో డ్రైవర్లు ఆటోలను నడిపే సమయంలో తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మఖ్తల్ సిఐ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని ఆటోలు,జీప్ లు నడిపే డ్రైవర్లతో పోలీస్ స్టేషన్ లో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సమావేశం నిర్వహించారు.ఆటోలు,జీప్ లు నడిపే ప్రతి ఒక్క డ్రైవర్ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రైవింగ్ చేసే సమయంలో డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ సూచించారు. ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను,జీప్ లను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనక కుటుంబసభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని వాహనాలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్స్‌లు తప్పకుండా తీసుకోవాలన్నారు. తాగి వాహనాలు నడపవద్దని ,రాష్ డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే ఇట్టి అవగాహన సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి,ఆటో,జీప్ డ్రైవర్లు పోలీసు సిబ్బంది, యూనియన్ నేతలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 20 (ప్రజాజ్యోతి):



ఎన్నికల నిబంధనలను ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్ అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి రాజకీయ పార్టీ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ప్రచారం ఇతర అనుమతులు ముందస్తుగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క రాజకీయ పార్టీ ఎన్నికలను విజయవంతం చేసేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి 5 లక్షల విరాళం

* సొంత ఊరు పై ప్రేమ తో 5 లక్షలు విరాళం అందించిన ఎన్ఆర్ఐ బత్తుల సత్యనారాయణ



**గార్ల,మార్చి 20(ప్రజా జ్యోతి):** గార్ల మండలం గోపాలపురం గ్రామాని కి చెందిన ఎన్ఆర్ఐ బత్తుల సత్యనారాయణ ఖండ తారాలు దాటినా కన్నతల్లిని సొంత ఊరును మరువ రాదనే నానుడిని నిజం చేసాడు. ఎన్ ఆర్ఐ బత్తుల సత్యనారాయణ తాను పుట్టిన గ్రామం లోని ఆలయాల అభివృద్ధికై 5 లక్షల రూపాలు విరాళం అందించి పుట్టిన గ్రామంపై తనకు ఉన్న ప్రేమను,మమకారాన్ని చాటుకున్నారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం గోపాలపురం,గ్రామానికి చెందిన బత్తుల నాసర య్యా, అనుసూర్యమ్మల కుమారుడు బత్తుల సత్యనారాయణ, తన స్వగ్రామములోని ఆంజనేయ స్వామి,తిరుపతమ్మ దేవాలయాలలో ధ్వజ స్తంభాల స్థాపనకు, ముత్యాలమ్మ దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నీర్మాణానికై 5 లక్షల రూపాయాలను విరాళం గా అందజేశారు. గ్రామ అభివృద్ధికి విరాళాల సేకరణలో సహకారాన్ని అందించిన మాజీ ఎంపీ టీసీ తెల్లబోయిన వెంకటరమణ కు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు. బత్తుల సత్యనారాయణ కు వారి కుటుంబ సభ్యులకు గ్రామస్థులు కృతజ్ఞతలు,అభినందలను తెలియ జేశారు, వారు వారి కుటుంబ స భ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు విలసిల్లాలని దీవిస్తున్నారు. అభినందనలు తెలిపిన వారిలో మాజీ ఎం పీటీసీ తెల్లబోయిన వెంకటరమణ,కుర్రి హనుమంతరావు ,మట్టపల్లి వీరభద్రం, మాజీ ఉప సర్పంచ్ బొజ్జ ఉపేందర్, గుడిసుట్టు శంకర్, యిమ్మడి గోవింద్ , యిమ్మడి శంకర్, గోళ్ళ గణేష్ ,జంగాల మహేష్, బొజ్జ ఉపేందర్, ఎంపీటీసీ దనియాకుల. రాజకుమారి, జడ శ్రీను, గోళ్ళ వెంకన్న ,చిర్రా శ్రీను, ఎర్రబోయిన ఉపేందర్, ధని యాకులరా మారావు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం..

* కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కందిబండ ప్రసాద్



**మరిపెడ, మార్చి20 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని,బడుగు బలహీన వర్గాలకు చేయూతనిస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించిన పార్టీ అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కందిబండ ప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన మరిపెడ మండలంలోని తానంచర్ల గ్రామంలో ఎంజీ ఎన్ ఆర్ ఈ జీఎస్ నిధులు రూ.5లక్షలతో చేపట్టిన సీసీ పనులను ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపొందగానే గ్రామాల్లోని అంతర్గత రహదారులు, డ్రైనేజీల ఏర్పాటుకు ఉపక్రమించిందన్నారు. ఏళ్లు గడచినా గ్రామాల్లో అంతర్గత రహదారులు లేకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ చొరవతో గ్రామంలోని అంతర్గత రహదారులు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, కాంగ్రెస్ తోనే గ్రామాలకు సమగ్రాభివృద్ధి, సబ్బండ వర్గాల అభ్యున్నతి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు పాశం నరేష్ రెడ్డి, నారంరెడ్డి పురుషోత్తం రెడ్డి, శశిధర్ రెడ్డి,భీమ్ రెడ్డి, వాసంశెట్టి రమేష్, ముక్క సురేష్, పాదురీ సైది రెడ్డి, ఈర్ల రవి, దేశోజు ఉపేందర్, కొమ్ము అశోక్, కొమ్ము దేవేందర్, కావేటి కొమురైయ్యా, కావేటి గణేష్, వాసంశెట్టి సతీష్, రామసహాయం అజిత్ రెడ్డి,అంజి తదితరులు పాల్గొన్నారు.

# నవగ్రహా విగ్రహాల ప్రతిష్టాపనకు భూమి పూజ



**కొడకండ్ల / జనగామ, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండలంలోని ఏడునూతల గ్రామంలో బుధవారం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపనకు కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ కొబ్బరికాయకొట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కీసర సునీల్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకన్న పలకల, మండల ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి అంజయ్యా, యాదవ సంఘం అధ్యక్షుడు వెంకన్న, గుడి ఆలయం చైర్మన్ కోట శ్రీనివాస్, ఆలయ కమిటీ మెంబర్ శ్రీనివాస్, యూత్ లీడర్ అడప సునీల్, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ నిర్వహణ

**కొడకండ్ల / జనగామ, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** మండలంలోని పాకాల గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం 1వ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సరళ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకునే ఆహారంలో తగు పోషక విలువలు ఉండేటట్లుగా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించడం జరిగింది. పిల్లల ఎదుగుదల వయసుతో పాటు సమతూకం ఉండేటట్లు చూసుకోవాలని టీచర్లకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1వ సెంటర్ టీచర్ సుకన్య, 2వ అంగన్వాడి సెంటర్ టీచర్ శ్రీలత, పంచాయతీ కార్యదర్శికె. బయ్యన్న, అంగన్వాడి సెంటర్ సహాయకురాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# అక్రమ ఇటుకబట్టీలపై చర్యలు తీసుకోవాలి

* రహదారికి దూరంగా బట్టిలను తరలించాలి
* మునిసిపల్ మేనేజర్ కు మరిపెడ గ్రామ యువకుల ఫిర్యాదు



**మరిపెడ, మార్చి20, (ప్రజా జ్యోతి):** మరిపెడ పట్టణానికి ఆనుకుని రహదారి 365పై రెండు వైపులా ఉన్న బట్టీల్లో అక్రమంగా నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని, నిబంధనలను అనుసరించి రోడ్డుకు దూరంగా ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మరిపెడ గ్రామ యువకులు కోరారు. ఈ మేరకు మరిపెడ మునిసిపల్ కార్యాలయంలో మేనేజర్ కు ఫిర్యాదును అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామానికి సమీపంలో ఇటుక బట్టీలు నిర్వహిస్తుండటంతో పర్యావరణ కాలుష్యం పెరుగుతోందని, తద్వారా పంటలు కూడా సరిగా దిగుబడి రావటం లేదన్నారు. అదే విధంగా బట్టీల నుంచి వచ్చే పొగ, దుమ్ము ధూలి, బుడిదతో రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అయితే పట్టణ శివారులో 365 జాతీయ రహదారి పక్కన పచ్చని పంట పొలాల నడుమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ క్షేత్రాలను లీజుకు తీసుకొని అక్రమంగా ఇటుకల తయారీ బట్టీలను నిర్వహిస్తున్నట్లు వారు ఆరోపించారు. తొలుత ఒకటి రెండుగా ప్రారంభించి నేడు పదుల సంఖ్యలో బట్టీలు ఏర్పాటు చేశారని దీంతో స్థానికులకు ఇబ్బందులు తలెత్తున తున్నాయన్నారు. ఈ విషయమై పలుమార్లు స్థానిక అధికారులకు విన్నవించుకున్నా రాజకీయ ఒత్తిడులతో సదరు బట్టీల నిర్వహణ కొనసాగుతూనే ఉందన్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు, సంబంధిత శాఖా అధికారులు స్పందించి వీటిపై చర్యలు తీసుకోవాలని, సమస్యను పరిష్కరించి మరిపెడ వాసులను కాపాడాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో ఉడుగుల రాజు, గుండగాని నరేష్, ఉప్పల సతీష్, పాకాల రఘురాం, అలవాలా యుగేందర్, అలవాలా ఉపేందర్, షేక్ మీరా, గంధసిరి కృష్ణ, గంధసిరి వేణు, అలవాలు కృష్ణ, కోడి సర్వేష్ తదితరులున్నారు.

# జాటోత్ ఠాణు నాయక్ వర్ధంతి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20(ప్రజాజ్యోతి) :** మానుకోట అంబేడ్కర్ విగ్రహం ఎదుట సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్ అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు లంబాడి బిడ్డ జాటోత్ ఠాను నాయక్ 74వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం విసునూరు దేశ్ముఖ గుండాలను నిజాం రజాకారులను ఎదిరించిన ధైర్యశాలి .1950 మార్చి 20న ముండ్రాయి దగ్గర దొర గుండాలతో పోరాడుతూ వీరమరణం పొందాడు. కమ్యూనిస్టు పార్టీ తెలంగాణకు రాకముందే ఠాను నాయక్ కుటుంబం దొరలను ఎదిరించి భూములపై తమ హక్కులను సాధించుకున్నది. తెలంగాణ సాయుధ పోరాటానికి బీజం వేసింది ఠాను నాయక్ కుటుంబమే. జనగామ జిల్లా మండ్రాయి దగ్గర ధర్మానాయక్ తండాలోని గిరిజనుల భూములను దొరలు ఆక్రమించారు. పోరాటం తప్ప మరో మార్గం లేదని, దున్నేవాడిదే భూమి అనే ని నాదంతో దొరలకు ఎదురు తిరిగారు.జటొత్ హము నాయక్ మంగిభాయ్‌కి ఆరుగురు కొడుకులు .వీరు చిన్నప్పటినుండే ధైర్యవంతులు,కఠోర దీక్ష కలిగినవారు. దళ కమాండర్ గా ఉన్న జటొత్ ఠాను నాయక్ అన్నలు ఐదుగురిని సజీవ దహనం చేశారు దొరలు. ఠాను నాయక్ మాత్రం పోలీసులకు చిక్కలేదు. ఆఖరికి ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో మండ్రాయి సమీపంలోని నీలిబండ తండాలో పోలీసులు ఠాను నాయక్‌ను పట్టుకొని గడిలోని బండి చక్రానికి కట్టేసి అతి కిరాతకంగా హింసించి మూడు బుల్లెట్లతో చంపుతుంటే కమ్యూనిస్టు జిందాబాద్ రజాకార్ల రాక్షసత్వం నశించాలి అంటూ తుది శ్వాస విడిచారు. అటువంటి వీరమరణం పొందిన లంబాడి ముద్దుబిడ్డ జాటోత్ ఠాను నాయక్ చరిత్రను కళ్ళకు అద్దినట్టుగా వీర తెలంగాణ సినిమాలో ఆర్.నారాయణమూర్తి చూపించారు. కానీ మొన్న విడుదలైన రజాకార్ సినిమాలో ఠాను నాయక్ చరిత్ర ను అసలు చూపకుండా అగ్రవర్ణ దర్శకుడు సత్యనారాయణ కుట్రపూరితంగా రజాకార్ సినిమాలో ఒక లంబాడి బిడ్డ చరిత్రను చూపకపోవడాన్ని సేవాలాల్ సేన తీవ్రంగా ఖండిస్తూ వెంటనే రజాకార్ సినిమాను బ్యాన్ చేయాలని,అలాగే ఠాను నాయక్ విగ్రహాన్ని కోర్టు ఆవరణ లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధారవత్ మోతిలాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదవత్ రాంబాబు నాయక్,రాష్ట్ర మహిళ సేన నాయకురాలు లకావత్ పద్మబాయ్, జిల్లా అధికార ప్రతినిదులు మాలోత్ సురేష్ నాయక్,జర్పుల బాలు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ వినోద్ నాయక్ ,మహిళా సేన జిల్లా అధ్యక్షురాలు భూక్య స్రవంతి బాయి, పూజ బాయి, లక్ష్మీ బాయి,పట్టణ అధ్యక్షులు బొడ దిలీప్ నాయక్,గుగులోత్ మాలు నాయక్,6వ వార్డు అధ్యక్షులు బొడ సుమన్ నాయక్, కార్ యూనియన్ అధ్యక్షులు బానోత్ ప్రసాద్ నాయక్,కేసముద్రం మండల అధ్యక్షులు బానోత్ నరేందర్ నాయక్ ,మనోహర్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

-అంగన్వాడీ సూపర్వైజర్ రజిత



**మొగుళ్లపల్లి, మార్చి 20(ప్రజాజ్యోతి):** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ సూపర్వైజర్ రజిత అన్నారు. బుధవారం మండలంలోని రంగాపురం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్ల అధ్యక్షతన పోషణ పక్వాడ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అంగన్వాడీ సూపర్వైజర్ రజిత గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలనుద్దేశించి మాట్లాడారు. గడుస్తున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయని, సంపూర్ణ ఆరోగ్యంతో పాటు చిన్నారులకు ఆహారం, ఆట, పాటలు, ప్రేమతో విద్యనందించే అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే చిన్నారులు పాఠశాలలకు భయం లేకుండా వెళ్లడానికి చదవడం, రాయడం, జ్ఞాపకశక్తితో పాటు మెదడు అభివృద్ధి చెందాలంటే..అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతోపాటు.. బొమ్మలు వేయించడం..మాట్లాడించడం.. ఆహారపు అలవాట్లలో భాగంగా చిరుధాన్యాలు, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తామన్నారు. మార్చి 8 నుంచి 23 వరకు అన్ని గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో, సెక్టర్ లెవెల్, ప్రాజెక్టు లెవెల్ లో అంగన్వాడీ పోషణ పక్వాడ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సబ్ సెంటర్ లెవెల్ లో బాలింతలకు, చిన్నారులకు హెల్త్ చెకప్ నిర్వహిస్తామన్నారు. రక్తహీనత తగ్గించేందు కు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆకుకూరలతో పాటు చిరుధాన్యాలను అందిస్తామని, రాగులు, జొన్నలు, పెసర్లు, సజ్జలు, బబ్బర్లు, ఉలువలు, పప్పులు మొదలగు వాటిని ఆహారంగా అందిస్తామని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న, గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ మరియు హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అశ్విని, ధనలక్ష్మి, శ్రీవాణి, కృష్ణవేణి, రాధ, అంగన్వాడీ ఆయాలు, తల్లులు, మహిళలు, ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లలు పాల్గొనడం జరిగింది.

# ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఎంపిడిఓ కే. రవీందర్

**సంగెం, మార్చి 20,(ప్రజా జ్యోతి):** మండలంలోని పోచమ్మ తండా గ్రామంలో సంధ్యారాణి గ్రామక్య గ్రామక్య సంఘం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గ్రామీణ అభివృద్ధి సంస్థ. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై కూలీలకు బుధవారం ఎంపీడీవో కే. రవీందర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రోజువారి కేటాయించిన పనులను పూర్తి చేసి ఉపాధి పొందాలని ప్రజలందరూ కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు లబ్ది పొందాలని ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూలీలకు పని దొరకడంతో పాటు గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం దోహదపడుతుందని అన్నారు. అంతేకాకుండా కూలీలకు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా పని లభిస్తున్నది అని, కుటుంబాలకు ఆర్థికంగా ఆసరా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, కార్యదర్శి రమేష్, ఏపీ దేవ్ సింగ్, సేర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ బొజ్జ సురేష్, సేర్ప్ వివోఏ రజిత, సంధ్యారాణి, ఓబీలు పద్మ, అరుణ, శిరీష, దేవి, శ్రీదేవి, మంగమ్మ, లలిత, స్వరూప, క్రాంతి, మహిళలు, లీడర్లు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఠాణు నాయక్ ఆశయాలు కొనసాగిద్దాం

**కొడకండ్ల / జనగామ, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** నాడు నిజాం నిరంకుశ పాలనకు, దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుడైన జాటోత్ ఠాణు నాయక్ ఆశయాలను కొనసాగిద్దామని కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం ఠాణు నాయక్ 74వ వర్ధంతి సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి ఝాన్సి రెడ్డి సూచనలతో మండల, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గిర్ని తండా చౌరస్తాలో ఉన్న ఠాణు నాయక్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధరావత్ సురేష్ నాయక్, ధరావత్ రాజేష్ నాయక్ లు మాట్లాడుతూ తెలంగాణలో రైతాంగ సాయుధ పోరాటంలో తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన యోధుడు ఠాణు నాయక్ అని, నేడు ఈ ప్రాంత ప్రజలు ఇంత స్వేచ్ఛాయుతంగా జీవిస్తున్నారు అంటే నాడు ఠాణు నాయక్ తన రక్తాన్ని చిందించడమేనన్నారు. ఠాణు నాయక్ ను ఆదర్శంగా తీసుకొని వారు చేసిన ఉద్యమాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని, వారు ఏ విధంగా అయితే వెట్టి చాకిరీ చెయ్యకుండా, గులాం గిరి చెయ్యకుండా, స్వతంత్రంగా ఏవిధంగా వారి జీవనాన్ని కొనసాగించారో అలాగే మనము కూడా జీవించాలని కోరారు. నాడు ఠాణు నాయక్ కుటుంబం మొత్తం దేశ్ముఖ్ దొరలకు ఎదురొడ్డి పోరాటం చేశారన్నారు, ప్రతి ఒక్క గిరిజన బిడ్డ ఠాణు నాయక్ స్ఫూర్తితో తమ హక్కుల సాధించుకోవడం కోసం పోరాటాలు చెయ్యాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గిర్ని తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధీర్ నాయక్, నెల్లి బండ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్ రామ్ నాయక్, సీనియర్ నాయకులు హేమాని నాయక్, లాలూ నాయక్, దేవ్ సింగ్ నాయక్, భాస్కర్ నాయక్, రవి నాయక్, హరి చందర్ నాయక్, సోమన్న నాయక్, రాజు నాయక్, మస్తాన్, బాలాజీ, వినోద్ నాయక్, రాజేందర్, యువ నాయకులు రాజశేఖర్, శ్రీకాంత్, సాయి, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు పోషణ్ పక్వాడ్ నిర్వహణ



**కొడకండ్ల / జనగామ, మార్చి 20 (ప్రజాజ్యోతి):,** మండలంలోని జీబి తండా గ్రామంలో ఐసిడీఎస్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు బుధవారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ అంగన్వాడి టీచర్ గుగులోతు స్వాతి ఉపాధి హామీ కూలీలకు పోషణ్ పక్వాడ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు, పండ్లు, మొలకెత్తిన గింజలను తీసుకోవడం వలన ఆరోగ్యవంతంగా ఉంటారని వివరించారు. శారీరక శ్రమకు తగిన ఆహారాన్ని తీసుకోవాలని వారికి వివరించారు. పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకుంటామని కూలీలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా భూక్య సోమ్లి, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**మొగుళ్లపల్లి, మార్చి20(ప్రజాజ్యోతి):** మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ సాయి గార్డెన్ లో ఏలేటి రమాదేవి-రాజిరెడ్డి దంపతుల కుమార్తె రమ్యారెడ్డి-మధుకర్ రెడ్డి దంపతుల వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నూతన వధూవరులకు అక్షింతలు వేసి..ఆశీర్వదించారు. కలకాలం నిండు నూరేళ్లు..సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో, పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు, టౌన్ ప్రెసిడెంట్ ఏలేటి నరసింహారెడ్డి, కో ఆప్షన్స్ సభ్యుడు రహీం తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లి ఎస్ఐకు సన్మానం

- శాలువాతో ఘనంగా సత్కరిస్తున్న కొండా యువసేన జిల్లా అధ్యక్షుడు గజవెల్లి అర్జున్



**మొగుళ్లపల్లి, మార్చి 20(ప్రజాజ్యోతి):** ఇటీవలే మొగుళ్ళపల్లి నూతన ఎస్ఐగా బాధ్యతలను స్వీకరించిన బి అశోక్ ను తన చాంబర్ లో కొండా యువసేన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గజవెల్లి అర్జున్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి.. శాలువాతో ఘనంగా సత్కరించి..శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**శాయంపేట మార్చి 20 ప్రజా జ్యోతి :** మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో ఉన్నటువంటి శ్రీ వేద పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలను బోధించారు. దీనివలన విద్యార్థులకు ఉపాధ్యాయుల యొక్క గొప్పతనాన్ని వివరించే అవకాశం ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు విజయ్ అన్నారు. జిల్లా విద్యాధికారిగా ఐలి సాయి అమృత్, మండల విద్యాధికారులుగా కొండ అక్షయ్ కుమార్, ప్రధానో పాధ్యాయుడుగా చందా హర్షిత్ కుమార్ ,పిఈటిగా కోకిల రిషితేజ్, ఉపాధ్యాయులుగా సిరి చందన, అక్షయ, ఆద్య, త్రినయని, అవంతిక, అయాన్, మేఘన, వర్షిత్ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, సల్మా, కీర్తి రెడ్డి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయం పునః ప్రతిష్ట మహోత్సవానికి పోటెత్తిన జనం

కోదాడ టౌన్ మార్చి 20( ప్రజా జ్యోతి):
కోదాడ నడిబొడ్డున గల చారిత్రాత్మక కోదండ రామస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జనం వేల సంఖ్యలో పోటెత్తారు. బుధవారం





తెల్లవారుజాము నుండి ఆలయంలో స్వామి వారి దర్శనానికి భక్తులు క్యూ కట్టారు. వేద పండితులు పురోహితులు ప్రతిష్ట మహోత్సవ ప్రత్యేక పూజ కార్యక్రమాలు శాస్త్రయుక్తంగా నిర్వహిస్తుండగా జనం పూజా కార్యక్రమాల్లో పాల్గొని తరించిపోయారు. దేవతామూర్తులను దర్శించుకొని తరించిపోయారు. వేలాదిమంది ఆలయ దర్శనానికి రావడంతో ఆలయం జనంతో కిటకిటలాడింది పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ ఎటు చూసినా మహిళలతో పిల్లలతో కిటకిటలాడుతున్నాయి. ఆధ్యాత్మిక సంద్రంలో కోదాడ పట్నం మునిగి తేలింది. స్వామి వారి దర్శనం అనంతరం పట్టణంలోని నలుమూలల 7 అన్నదాన కేంద్రాలను ఏర్పాటుచేసి మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు అన్నదాన కేంద్రాల వద్ద వేలాదిమంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు ఆలయం వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉదయం నుండే ఆ రహదారి గుండా వాహనాలను నిలిపివేశారు పోలీసులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు తీసుకున్నారు.

## ఎస్సీలకు ఉచితంగా మీటర్లు, కరెంటు ఇవ్వాలి

చిలుకూరు : మార్చి 20 (ప్రజాజ్యోతి)
ఎస్సీ కాలనీలో వాసులకు విద్యుత్ మీటర్లు ఉచితంగా ఏర్పాటు చేసి వారికి ఫ్రీ కరెంట్ ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెమిడీల




రాజు అన్నారు. బుధవారం చిలుకూరు సిపిఐ భవనులో వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ కాలనీవాసులకు ఎప్పటినుంచో ఫ్రీ కరెంట్ అని చెబుతూ అధికారులు విద్యుత్ మీటర్లు లేవని కేసులు రాయడం, ఫైన్ లు వేయడం, డెవలప్మెంట్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఎస్సీ కాలనీవాసులకు విద్యుత్ మీటర్లు ఫ్రీ కరెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని యోధుడు తీరందాసు గోపి

ఆలేరు, మార్చి 20, (ప్రజాజ్యోతి):
అలుపెరుగని గొప్ప కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ తీరం దాస్ గోపి అని సిపిఎం జిల్లా నాయకుడు ఎంఏ ఇక్బాల్ అన్నారు. సిపిఎం జిల్లా నాయకుడు, యాదాద్రి భువనగిరి జిల్లా కార్మిక ఉద్యమ నాయకుడు




కామ్రేడ్ తీరం దాస్ గోపి ఏడవ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆలేరు పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గోపి నిరంతరం పేద ప్రజల కోసం కార్మికుల కోసం ఆలోచించే వ్యక్తి అని జిల్లా ఏర్పాటు అనంతరం బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణం కోసం కృషి చేశారని గుర్తు చేశారు. కార్మికులతో మమేకమై అనేక పోరాటాలు నిర్వహించే కార్మికుల హక్కుల సాధన కోసం ఎంతో కృషి చేశారని వారి పోరాట స్ఫూర్తితో ముందుకు సాగవలసిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్ కాలంలో బలమైన మార్క్ లిస్ట్ ఉద్యమం బలమైన కార్మిక ఉద్యమం నిర్మించడమే అవుతుందని ఇదే గోపికి నిజమైన నివాలే అని ఇక్బాల్ అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా భువనగిరి పార్లమెంటు స్థానం నుండి పోటీ చేస్తున్న జహంగీర్ గెలుపు కోసం కార్మికులు, కర్షకులు, పేదలు అందరినీ ఐక్యపరిచి పార్టీ బలాన్ని చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్, సిఐటి జిల్లా నాయకుడు మొరిగాడి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు జూకంటి పౌలు, తాళ్లపల్లి గణేష్, చెన్న రాజేష్, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, భువనగిరి గణేష్, కటకం సుదర్శన్, వడ్డేమాన్ బాలరాజు, మొరిగాడి అశోక్, మొరిగాడి అంజయ్య, బొప్పిడి యాదగిరి, మొగిలి పాక కృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా నాయకుడు ఈర్ల ముత్యాలు, బోడ హనుమంతు, శివ, ఎర్ర రాజు తదితరులు ఉన్నారు.

# అడుగంటుతున్న పులిచింతల

**డెడ్ స్టోరేజ్ చేరువ లోకి పులిచింతల**

**ఎత్తిపోతల పథకాలకు ఇక కష్టకాలమే**

**మార్చి నెలలోనే ముదురుతున్న ఎండలు**

**పొంచివున్న నీటి ముప్పు**

**నీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించిన ఉత్తమ్**

చింతలపాలెం మార్చి 20 (ప్రజా జ్యోతి) :
పులిచింతల ప్రాజెక్టులో నీరు రోజు రోజుకి అడుగంటిపోతున్నాయి. మార్చి నెల లోనే ప్రాజెక్టు లో నీరు డెడ్ స్టోరేజీ చేరుకుంది. ప్రాజెక్టు నిర్మితమై పూర్తిస్థాయిలో నీటి నిల్వ చేస్తున్నప్పటి నుండి నీటి నిల్వలు మార్చి నెలలోనే డెడ్ స్టోరేజ్ కి చేరుకోవడం ఇదే మొదటిసారి.
ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులో కూడా నీటి నిల్వలు లేకపోవడంతో దిగువకు వదిలే అవకాశం లేకపోవటం, ఇప్పటికే ప్రాజెక్టు లో నిల్వ ఉన్న నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన నీటి అవసరాల కోసం విడుదల చేస్తుండడంతో ప్రాజెక్టులో నీరు కనిష్ట మట్టానికి చేరుకుంది. దీంతో ఈ ఏడాది ఆరంభంలోనే మండలం లోని పలు గ్రామాల్లో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకున్నాయి.

బయటపడుతున్న ముంపు గ్రామాలు

ప్రస్తుతం ప్రాజెక్టులో ఐదు టీఎంసీల దిగువన నీరు ఉండడంతో గతంలో ముంపునకు గురైన గ్రామాలు ప్రస్తుతం బయటకి కనిపిస్తున్నాయి. పాత అడ్లూరు, వెల్లటూరు తదితర ముంపు గ్రామాల శిథిలాలు ప్రాజెక్టులో నీరు లేకపోవడంతో బయట పడుతున్నాయి. అదే విధంగా పులిచింతల పునారవాస గ్రామాలను ప్రాజెక్టుకు ఎగువ భాగంలో నిర్మించడంతో భూగర్భ జలాలు తగ్గు ముఖం పట్టి బోర్లు, బావుల్లో నీటి మట్టాలు అడుగంటి గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. అడుగంటిన భూగర్భ జలాలతో బోర్లు సైతం ఆగి ఆగి పోస్తుండడం తో పలు గ్రామాల్లో పూర్తి స్థాయిలో నీరందడం లేదు. ప్రస్తుతం కృష్ణా పరివాహక గ్రామాలైన చింత్రియాల, నక్కగూడెం, క్రిష్టాపురం, తమ్మవరం తదితర గ్రామాల్లో ప్రస్తుతం తాగునీటి సమస్య ఏర్పడింది.

ఎత్తిపోతల పథకాలకు కష్ట కాలం

పులిచింతల ప్రాజెక్టు లోని నీటి లభ్యత



ఆధారంగా చింతలపాలెం మండలంలో ఆరు ఎత్తిపోతల పథకాలను నిర్మించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వీటిలో నాలుగు నిరుపయోగం లో ఉండగా రెండు రైతుల సహకారంతో నడుస్తున్నాయి. చింతలపాలెం మండలంలోని వెల్లటూరు వద్ద నిర్మించిన శివగంగా ఎత్తిపోతల పథకం, దొండపాడు ఉత్తమ్ ఎత్తిపోతల పథకాలు మాత్రమే సక్రమంగా నడుస్తున్నాయి. అయితే ప్రస్తుతం పులిచింతల లో నీరు కనిష్ట మట్టానికి చేరుకోవడంతో ఈ రెండు ఎత్తిపోతల పథకాలు కొద్ది రోజులు మాత్రమే నడిచే అవకాశం ఉంది. తెలంగాణ లో ఎత్తిపోతల పథకం నడవాలంటే కనీసం నాలుగు టీఎంసీల నీరు నిల్వ ఉండాలి. ప్రస్తుతం పులిచింతల ప్రాజెక్టులో 4.7701 టీఎంసీలు నీరు మాత్రమే నిలవ ఉన్నాయి. కృష్ణ బోర్డు సూచనల మేరకు పులిచింతల ప్రాజెక్టులో 5 టీఎంసీల కనీస నీటి నిల్వలు ఉంచాలి. కానీ పులిచింతల ప్రాజెక్టులోకి 5 టీఎంసీలు దాటి నీరు వచ్చిన వెంటనే ఆంధ్రా అధికారులు చేతివాటం చూపిస్తున్నారు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని లిఫ్టులు ద్వారా అందిస్తున్నా, ప్రాజెక్టులో నీరు నాలుగు టీఎంసీ లకు దిగువకు చేరితే మన ఎత్తిపోతల పథకాలు నడిచే అవకాశం లేదు. ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలలో సమస్య మరింత తీవ్రంగా ఉంటుందని ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతుంది.

నీటి ఎద్దడి రాకుండా చూడాలి – ఉత్తమ్

కొన్ని రోజుల క్రితం నీటిపారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ వేసవి లో గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అయితే ప్రస్తుతం శివగంగా ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చే నీటిని సాగునీటి అవసరాలకు ఎక్కువగా వినియోగిస్తుండడంతో, పది, పదిహేను రోజుల తర్వాత తాగునీటి అవసరాల కోసం శివగంగా నీటిని మళ్లించాలని అధికారులు ప్రయత్నం చేస్తున్నారు.

### నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటాం

ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా లేకపోవడం, పులిచింతల లో నీరు



లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మంత్రి ఉత్తమ్ ఆదేశాల మేరకు ఈ వేసవిలో తాగునీటి అవసరాల కోసం అధికారులతో మాట్లాడి శివగంగ లిఫ్ట్ ద్వారా నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నాం.

నందిరెడ్డి ఇంద్రారెడ్డి,
కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,

## విద్య కాషాయీకరణ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి

భగత్ సింగ్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న కుమార్.

ఆలేరు, మార్చి 20, (ప్రజాజ్యోతి):
భగత్ సింగ్ ఇచ్చిన ప్రేరణతో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా కాషాయీకరణ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి బెజడి కుమార్, పిడిఎస్యు జిల్లా నాయకుడు రాచకొండ ఉదయ్ పిలుపునిచ్చారు. ఈనెల 15 నుండి 30 వరకు భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ ల వర్ధంతి సభల పిలుపులో భాగంగా బుధవారం ఆలేర్ పట్టణంలోని ఎస్సీ హాస్టల్లో వర్ధంతి సభ నిర్వహించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ చిత్రపటానికి నివాళులర్పించిన కుమార్, ఉదయలు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ విముక్తి కోసం స్వేచ్ఛ స్వతంత్రం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితం ఇచ్చారని అన్నారు. వారి పోరా స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వం విద్యా లేదా మతం పేరుతో విద్యార్థుల మధ్య విధ్వాసాలను రెచ్చగొడుతున్నారని, జడ్చర్ల విడిగా ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతి డిస్ట్రిక్ట్ పేద విద్యార్థులకు పై చదువులకు దూరం చేస్తుందని అన్నారు. విద్యార్థి, యువతరం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛ స్వాతంత్రం కోసం దోపిడి, ఈడనలేని నూతన వ్యవస్థ కోసం విద్యార్థి,




యువకులు తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, శివమణి, లోకేష్, సన్నీ, రాకేష్, అభిషేక్, తేజ, సుదర్శన్, వాసు,, నవనీత్, మోక్షిత్, ఉదయ్, సిద్దు తదితరులు ఉన్నారు.

## 6 గ్యారెంటీ పథకాలను పేదలకు అందజేయాలి

ఆలేరు, మార్చి 20, (ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను పేద



ప్రజలకు అందే విధంగా చూడాలని సిపిఐ కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో చౌడబోయిన కనకయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6 గ్యారంటీ పథకాలలో భాగంగా పేదలకు ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, నివేషణ స్థలం ఉన్న పేదలకు 5 లక్షల రూపాయలు అందజేసి ఇల్లు కట్టేలా చూడాలని అన్నారు. మహిళలకు 2500 రూపాయలు, ఉచిత విద్యుత్తు, సబ్సిడీ గ్యాస్ ను అర్హులైన పేదలను గుర్తించి అందజేయాలని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పని ని ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలని, పనిచేస్తున్న ప్రాంతాలలో కూలీలకు టెంట్లు, మంచినీరు, పనిముట్లు అందజేయాలని అన్నారు. కూలీల హాజరు పట్టిక ఒక్కసారే ఉండాలని, డూప్ కెమెరాలను రద్దు చేయాలని, వేసా కూలీలకు గిట్టుబాటు ధర రోజుకు 600 రూపాయలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటులో పోటీ చేస్తున్న పార్టీ ప్రజల సమస్యలపై అవగాహన ఉన్న వారికి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చౌడబోయిన పరశురాం, గోట్టిపాముల శ్రీనివాసరాజు, యాదపాక కిష్టయ్య, నమలి స్వామి, ఐలయ్య తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ టీచర్లు వేసవికాలం దృష్ట్యా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి: సిడిపిఓ ఉదయ

కొండ మల్లేపల్లి మార్చి 20 ప్రజా జ్యోతి:
కొండమల్లేపల్లి గ్రామపంచాయతీలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా సెక్టార్ లెవెల్ లో పోషణ పక్షం సమావేశం జరిగింది. ఈకార్యక్రమనికి ముఖ్య అతిథిగా సిడిపిఓ



ఉదయ హాజరై మూడు సంవత్సరాలలోపు పిల్లలలో బ్రెయిన్ డెవలప్మెంట్ ఎలా జరుగుతుంది ,శారీరక అభివృద్ధి ఎలా జరుగుతుందని వివరించారు. అలాగే చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యత వాటిలో ఉండే పోషక విలువలు గురుంచి తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ తిప్పర్తి రాధా మాట్లాడుతూ ఎండాకాలంలో పిల్లలకు పౌష్టికారం ,మంచినీరు అందించాలని అంగన్వాడి సెంటర్ లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జె గిరిజ, జయేందర్ ,సురేష్, కోటేష్ , అంగన్వాడి టీచర్స్ కోట్ల శోభ , జ్యోతి, మాణిక్యమ్మ ,వెంకటమ్మ , ఆశ వర్కర్లు , సంఘ బంధం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్, ఎస్పి

ఎన్నికలు పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలి

ఎన్నికల సమాచారం మీడియా సెంటర్ ద్వారా అందుకోవాలి

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 20(ప్రజాజ్యోతి):
పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కాలెక్టరేట్ లోని రూమ్ నెం.జి.4



లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్,మీడియా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు,యస్.పి. రాహుల్ హెగ్డే కలసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను,ఎంసిఎంసి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ ఎస్.వెంకట్రావు,యస్.పి.తో కలసి పరిశీలించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ,పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్



అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం,ప్రచురణ,ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం,సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం,సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలు వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ,మంజూరు చేయాలని సూచించారు. శాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని అన్నారు. వార్తా పత్రికలు,ఈ-పేపర్లు,టెలివిజన్ ఛానెల్లు,స్థానిక కేబుల్ నెట్వర్క్లు,సోషల్ మీడియా,మూవీ హాస్లు,సంక్షిప్త సందేశాలు,ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఎన్నికలు నిష్పక్షపాతంగా,సజావుగా నిర్వహించేందుకు మీడియా సహకారం అవసరమని ఈ సందర్బంగా అన్నారు. అనంతరం యస్.పి. రాహుల్ హెగ్డే మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు,ప్రకటనలు ప్రసారం చేయవద్దని అట్టి వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత,అదనపు యస్.పి.నాగేశ్వర రావు,డిపిఆర్ఓ రమేష్ కుమార్,డి.ఐ.ఈ. మల్లేశం,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు,మీడియా మిత్రులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

– ఏడీ కిషన్



రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 20 : గ్రామాలలోని మూగజీవాలకు గాలికొంటూ టీకాలను తప్పనిసరిగా వేయించాలంటూ జిల్లా పశు వైద్య అధికారి కిషన్ అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో గాలికుంటు టీకాల కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి విట్టల్ నేతృత్వంలో గేదెలకు ఆవులకు టీకలను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని రైతులు మూగజీవాలైనటువంటి వాటికి గాలికుంటు వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలను వేయించాలని అన్నారు. మూగ జీవాలకు సంబంధించిన వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు మండలంలోని వైద్య అధికారులను కలిసి తగు సూచన సలహాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారులు ప్రవీణ్, శశిరేఖ, నవీన్, భీమ్రావు, భాస్కర్, యశ్వంత్, లక్ష్మణ్ సావిత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రమాదావశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి



రుద్రూర్, మార్చ్ 20 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రానికి చెందిన చాకలి నాగయ్య (70) అనే వ్యక్తి ప్రమాదావశత్తు కాలు జారీ కాటి వాగు కాలువలో పడి మృతి చెందినట్లు ఎస్సై జి. అప్పారావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రుద్రూర్ గ్రామానికి చెందిన చాకలి నాగయ్య అను వ్యక్తి బస్టాండ్ ప్రాంతంలో ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు, కాగితాలు ఎరుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, నాగయ్య ఈ నెల 18 వ తేదీన ఇంటి నుండి బయలుదేరి వెళ్ళి, తిరిగి రాలేదని, కొన్ని రోజులు పోతంగల్ మండలం హంగర్గ గ్రామంలోని అక్క నాగవ్వ ఇంట్లో ఉండేవాడన్నారు. నాగయ్యకు మూర్ఛ వ్యాధి ఉందని, కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదావశాత్తు కాలు జారీ కాలువలో పడి మృతి చెంది ఉండవచ్చని అన్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## హైమాస్ లైటును ప్రారంభించిన ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు



పాల్వంచ ప్రజాజ్యోతి మార్చ్ 20. మండలంలోని బుధవారం మంథని దేవునిపల్లి గ్రామంలో ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు తన సొంత డబ్బులతో హైమాస్ లైట్ వేయించడం జరిగింది. బుధవారం ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు చేతుల మీదగా ప్రారంభించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొత్త అరవింద్, బావనిపెట్ మాజీ సర్పంచ్ మద్దెల రాజు, ఈసాయిపేట ఎంపీటీసీ కడెం లక్ష్మీ నారాయణ, మాజీ కౌన్సిలర్ రామ్మోహన్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మల్లేష్, గ్రామస్తులు లింగారెడ్డి పెద్ద బాలయ్య శ్రీనివాస్ గౌడ్ రవి బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జమిందార్ కేఫ్ టీ పాయింట్, ప్రారంభించిన ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు





పాల్వంచ ప్రజాజ్యోతి మార్చి 20. మండలంలో గ్యార ప్రశాంత్ జమిందార్ కేఫ్, టీ పాయింట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు. ఇట్టి జమిందార్ కేఫ్ టీ పాయింట్ నర్సింగ్ రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ పోతారం గ్యారా పెద్ద సాయిలు, రామ్మోహన్, పాల్వంచ మాజీ సర్పంచ్ నారాగౌడ్, భవానిపేట మాజీ సర్పంచ్ మద్దెల రాజు, ఇసాయిపేట ఎంపీటీసీ కడెం లక్ష్మి, నారాయణ, అక్కపూర్ ఎంపీటీసీ బట్ట లత రమేష్, మంథని దేవునిపల్లి మాజీ సర్పంచ్ కొత్త అరవింద్, మాజీ సర్పంచ్ గడ్డం మమత బాబు, మాజీ ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి, పోతారం మాజీ ఉప సర్పంచ్ రవి, అలాగే రాజు, కిరణ్, రాహుల్ గౌడ్, సన్నిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 20. వీధి కుక్కల జనాభా తగ్గించడానికి (సంతానోత్పత్తి) కామారెడ్డి పట్టణంలోని రామేశ్వరపల్లి లో అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్నిఈ నెలాఖరులోగా ఏర్పాటు చేయనున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చెప్పారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరములో నిర్వహించిన జంతు హింస నివారణ సంఘు సమావేశంలో మాట్లాడుతూ కామారెడ్డి మునిసిపాలిటీతో పాటు బాన్సువాడ, ఎల్లారెడ్డి లలో కూడా ఈ కుటుంబ నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కేంద్రాలను నడిపించుదుటకు అవసరమైన నిధుల కోసం మునిసిపాలిటీ మాత్రమే గాక జంతు ప్రేమికులు,, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావలసినదిగా విజ్ఞప్తి చేశారు. కుక్కల ప్రేమికులు తమ పెంపుడు కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలతో పాటు రేబిస్ వాక్సిన్ వేయించి కుక్క కాటు, కుక్కల నియంత్రణను పాటుపడాలని కోరారు. మూగజీవాలు, వీధి కుక్కలను హింసించుట, వేధించుట చేయరాదని, వాటిని చంపరాదని, చనిపోయిన కళేబరాలను తరలించడంలో మునిసిపల్ సిబ్బంది, పంచాయతి సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవిలో జంతువులు , పక్షుల దాహార్తికి ఆరు బయట నీటి సదుపాయం, గింజలు, ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలు చెత్తను బయట వేయరాదని సూచించారు. జంతువులను కాపాడేందుకు ప్రభుత్వం చట్టాలు చేసిందని, వాటిని కఠినంగా అమలు చేయవలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని అన్నారు. జంతువులను రవాణా చేసేటప్పుడు బాధ కలిగించకుండా జాగ్రత్తగా తరలించాలని జంతు హింస నివారణ నిబంధనలు పాటించాలని అన్నారు. . విద్యార్థులను పశు వైద్య కేంద్రాలకు తీసుకెళ్లి మూగజీవాలకు అందిస్తున్న వైద్య సహాయం, జంతు సంరక్షణపై అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి సింహ రావు, సభ్యులు క్యాతం సిద్దిరాములు, ,జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ రెడ్డి , మునిసిపల్ కమీషనర్ సుజాత, జిల్లా పరిషద్ డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి, డీఈఓ రాజు, వాణిజ్య పన్నుల అధికారి రవి కుమార్, ఎస్.ఐ. సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల చలో కామిషనరేట్‌ను జయప్రదం చెయ్యండి



బిచ్కుంద మార్చ్ 20 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా లోని గ్రామపంచాయతీ ఏంప్లేయిస్ మరియు వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని రేపు హైదరాబాద్ లోని కామిషనరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమన్ని విజయవంతం చెయ్యాలని సి ఐ టి యు జిల్లా కమిటి సభ్యులు సురేష్ గొండ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు మల్టి పర్పస్ విధానం రద్దు చెయ్యాలని, కార్మికులందరికి పర్మినెంట్ చేస్తూ పి ఎఫ్, ఈ ఎస్ ఐ కల్పించాలని కనీస వేతనం 26వేల రూపాయలు ఇస్తూ గ్రటి యుటి అమలు చెయ్యాలని ఈ సందర్భంగా ప్రభుత్వన్ని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్మికులసంఘం జుక్కల్ మండల అధ్యక్షుడు వాఘమారే గోవింద్,గ్రామపంచాయతీ కార్మికుడు లాలయ్య లు పాల్గొన్నారు.

## మైనార్టీ పిల్లలు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 20. జిల్లా కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం బాలుర పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈనెల 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపల్ పి. నారాయణ గౌడ్ తెలిపారు. మైనార్టీలకు 5వ ,6, 7, 8 వ తరగతులల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ మీడియం రెసిడెన్షియల్ పాఠశాలలు దోహదపడతాయని చెప్పారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని మైనార్టీ ముస్లింలు, క్రిస్టియన్ మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత విద్య, ఉచిత భోజనం, వసతి తో పాటు పాఠ్యపుస్తకాలు ,నోట్ బుక్స్ ,యూనిఫామ్స్, కిట్స్ ఇస్తామన్నారు. తల్లిదండ్రులు ఆన్లైన్లో tmreis telangana.cgg.gov.in వెబ్సైట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే 9441315327 సెల్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## పోషణ్ పక్వాడతో సంపూర్ణ ఆరోగ్యం

– సీడీపీఓ సరితా





నాగిరెడ్డిపేట మార్చి 20(ప్రజా జ్యోతి) మండలంలోని చినూర్ అంబేద్కర్ భవనంలో పోషణ పక్షం సదస్సు బుధవారం నిర్వహించారు.పోషణ పక్షంలో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షర బ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సరితా మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, బాలికలు, చిన్నారులు పౌష్టికార లోపం అధిగమించే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా నిర్వహిస్తున్నమన్నారు. లబ్ధిదారుల తల్లులకు పోషణ విలువలు చిరు ధాన్యాలపై, అదనపు ఆహార విశిష్టత, తల్లిపాల ఆవశ్యకత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.చిరుధాన్యాల ద్వారా రక్తహీనతను నివారించుకోవచ్చు అని, శరీరానికి తగిన పెరుగుదల వస్తుందని అన్నారు. ఎముకలు బలంగా, దృఢంగా ఉంటాయని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందే సేవలను పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు తెలియపరిచేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.చిన్నారులు, కిశోర బాలికలు, బాలింతలను పోషకాహారలోపం నుంచి విముక్తులను చేయడం ఆరోగ్యవంతులను చేయడానికి పోషణ్ పక్వాడా దోహదపడనుందని .ప్రతి గర్భిణీ తప్పనిసరిగా ఏఎన్ సి పరీక్షలు చేయించుకోవాలని వారి కుటుంబ సబ్యులకు ఏఎన్ సి పరీక్షలు,తల్లి పాల ప్రాముఖ్యత పట్ల అవగహన కల్పించారు. బిడ్డ పుట్టిన తర్వాత 06 నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని 24 నెలల వరకు తల్లి పాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని ఆ అదనపు ఆహారంలో వైవిధ్యత ఉండేలా చూసుకోవాలని తద్వారానే తల్లి పిల్లలు పోషణ పరంగా మెరుగ్గా ఉంటారని తెలిపారు. 3 సంవత్సరాల తర్వాత పిల్లలకు బాల్య రంచ విద్య ఎంతో అవసరమని ఈ దశలో పిల్లలు నేర్చుకొనే విద్య వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తుందని కావున 03 సంవత్సరాల దాటినా పిల్లలకు అంగన్వాడిలో చేర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపెర్వైజర్లు స్వరూప రాణి,ఈశ్వరి బాయి,హారతి,వినోదిని,భారతి,లతా,పంచాయతీ కార్యదర్శి సరేంధర్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో హెూటల్ ప్రారంభించిన మహమ్మద్ అలీ షబ్బీర్





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 20. కామారెడ్డి పట్టణంలోని టేక్రియాల్ వద్ద షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో ఏ వన్ ప్లాజా హెూటల్ అంగరంగ వైభవంగా హెూటల్ ముఖద్వారాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సిరాజుద్దీన్ ఏ వన్ ప్లాజా హెూటల్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, కామారెడ్డి చుట్టుపక్కల మరియు నిజామాబాద్ ప్రాంతంలోని ప్రజలందరూ అదృష్టవంతులని, వాళ్ళందరికీ రుచికరమైనటువంటి భోజనాలను ఏర్పాటు చేయడం వలన ప్రయాణికులకు కూడా చాలా సౌకర్యంగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస రావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్లరాజు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఐరేని సందీప్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుట్నాల శ్రీనివాస్, బిక్నూర్ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియామకం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 20 ప్రజా జ్యోతి రాజంపేట మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా బెస్త చంద్రం, ఉపాధ్యక్షులుగా మేకల నర్సింలును ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాదవరెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సేల్ అధ్యక్షుల జూకంటి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరన్న పటేల్, వార్డు సభ్యులు మీర్ ఇమ్రాన్ అలీ, మైనారిటీ యువజన అధ్యక్షులు షాదుల్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు షేక్ జమీల్, ఎన్ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు షేక్ రహమత్, బీసీ సెల్ అధ్యక్షులు తోడంగల సిద్ధ రాములు, మైనారిటీ నాయకులు షాదుల్, ఎస్సీ సెల్ నాయకులు దొబ్బల భీమయ్య, గంగయ్య, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి నదిలో దూకి ఒకరి మృతి

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 20 : గోదావరి నదిలో దూకి ఒకరు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. వివరాల్లోకి వెళితే ఎడపల్లి మండలంలోని అంభం గ్రామానికి చెందిన బండారుపల్లి పోశెట్టి 39 సంవత్సరాల అనే వ్యక్తి గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి గత వారం రోజులు కిందట భార్యతో మనస్పర్థలు రావడంతో తల్లిగారి ఇంటికి వెళ్లిపోవడంతో మరియు అప్పుల బాధలు ఉండడంతో మానసికంగా జీవితంపై విరక్తి చెంది గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పది రోజుల్లోగా విధుల్లోకి హాజరు కాకపోతే ఉద్యోగం నుంచి రిమూవ్ చేస్తాము

డిఇఓ రాజు



బిచ్కుంద మార్చి 20 (ప్రజా జ్యోతి) ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్ హాజరైన బిచ్కుంద మండలం మండల ప్రజా పరిషద్ పాఠశాల సెకండరి గ్రేడ్ ఉపాధ్యాయురాలు .కృష్ణవేణి కి ఫైనల్ షో కాజ్ నోటిస్ జారీ చేశామని జిల్లా విద్యాశాఖాధికారి రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 2, 2022 నుండి ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్ హాజరయ్యారని, ప్రస్తుతం విదేశాలలో ఉన్నారని విచారణ అధికారి తన నివేదికలో పేర్కొన్నారని ఆయన తెలిపారు. సి.సి.ఏ. నిబంధనల మేరకు ఉద్యోగం నుండి ఎందుకు తొలగించరాదో సమాధానం ఇవ్వవలసినదిగా ఈ నెల 18 న తుది షో కాజ్ నోటీసు జారీ చేస్తూ, జిల్లా గజిట్ లో కూడా ప్రచురించామని, పది రోజులలోగా సమాధానం రాకపోతే సర్వీసు నుండి తొలగిస్తామని డీఈఓ తెలిపారు.

## కామారెడ్డి విద్యుత్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చ్ 20 కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక వరలక్ష్మి గార్డెన్ లో బుధవారం జరిగిన కామారెడ్డి విద్యుత్ ఉద్యోగుల సంఘ 1104 జిల్లా సర్వ సభ్య సమావేశ%శీ% రాష్ట్రా అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు, కార్యదర్శి జి. సాయిబాబా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గా బోయ కమలాకర్, ప్రధాన కార్యదర్శిగా బిఎన్ శ్రీనివాస్, అదనపు కార్యాదర్శి గా వి. పార్వయ్యా , కార్యనిర్వాహక అధ్యక్షులు గా జగదీశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కమలాకర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కరించడానికి సహాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.కార్మికుల సమస్యల కోసం యాజమాన్యం తో పోరాడడానికి 1104 జిల్లా కార్యవర్గం కామారెడ్డి ముందు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎన్పిడీసీఎల్ అధ్యక్షులు, కార్యదర్శి మరియు కామారెడ్డి జిల్లా ఉద్యోగులు సుమారు 300 మంది వరకు పాల్గొన్నారు.

## భారీగా అక్రమ పీడీఎస్ బియ్యం పట్టివేత



కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రజా జ్యోతి మార్చ్ 20 కామారెడ్డి జిల్లా ఎస్పీ సిహెచ్ సింధు శర్మ ఐపిఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ తిరుపయ్య,వారి సిబ్బంది. మాచారెడ్డి పోలీసు వారు కలిసి భవానీపేట్ తండా చెందిన మాలోవత్ మోహన్ ఊరు శివారులో గల వైకుంట ధామము లో ఉన్న రూమ్ లో సుమారు 29 క్వింటాల పిడిఎస్ రైసును అక్రమంగా నిలువ ఉంచారు.అని సమాచారం రాగా వారి సిబ్బందితో వెళ్లి పట్టుకోవడం జరిగింది.మాలోవత్ మోహన్ పైన మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడమైనది. జిల్లాలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైసు ను తరలించిన, అధిక ధరలకు అమ్మిన,నిల్వ ఉంచిన చట్టరీత్యా చర్యలు తప్పవు అని ఎస్పీ సింధు శర్మ తెలిపారు.

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ



**అల్లాదుర్గం మార్చ్ 20 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం మండల కేంద్రంలో ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మాసన్నగారి బాల్ రాం నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ జహీరాబాద్‌లో ఎన్నికలకు నామినేషన్లు



**జహీరాబాద్, మార్చ్ 20( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణములో గల కోర్ట్ బార్ అసోసియేషన్ ఎన్నికలు 2024 -25 సంవత్సరానికి గాను అధ్యక్ష పదవికి గోపాల్ (ఇప్పేపల్లి) అడ్వకేట్ మరియు ఉపాధ్యక్షుడిగా పి .మనేన్న పాటిల్, సెక్రెటరీగా ఎం.గోపాలకృష్ణ ట్రేజరర్ గా బి.ముదిరాజ్ గోపాల్, జాయింట్ సెక్రెటరీగా ఎన్.సోమశేఖర్, లైబ్రేరియన్ గా కార్తీక్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అనూష మరియు బుజ్జమ్మ న్యాయవాదులు నామినేషన్ లు వేశారని ఎన్నికల అధికారి చంద్రశేఖర్ పాటిల్, సహాయ ఎలక్షల అధికారి బి విజయ్ కుమార్ లు వెల్లడించారు.

## క్రియేషన్ క్లబ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి



**సిద్దిపేట, మార్చి20 ( ప్రజాజ్యోతి ):** జిల్లా అధికారుల క్రియేషన్ క్లబ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కలెక్టరేట్ పోలీస్ కమిషనరేట్ మధ్యలో ఉన్న స్థలాన్ని పరిశీలించి ఈ స్థలంలో ఒక ఎకరంలో జిల్లా అధికారుల రిక్రియేషన్ క్లబ్ నిర్మాణానికి అలాగే చుట్టు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి డిఇ వెంకటేష్ ను ఆదేశించారు. కలెక్టవెంట కలెక్టరేట్ ఏవో రెహమాన్ ఉన్నారు.

## ఈదురుగాలులు,వడగండ్ల వానతో నష్టపోయిన వారిని ఆదుకోవాలి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట అర్బన్ మండలంలో నిన్నటి రోజున కురిసిన ఈదురుగాలితో కూడిన వడగండ్ల వాన తో నష్టపోయిన వారిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పర్ రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున సిద్దిపేట పట్టణంలోని పలు కాలనీలో సిపిఎం బృందం ఆధ్వర్యంలో పర్యటనలు చేశారని ఈ సందర్భంగా నష్టం వాటిల్లిన ప్రాంతాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ అర్బన్ మండలంలతో పాటు పట్టణంలో ఈదురుగాళ్లు వడగళ్లతో కూడిన వర్షం వల్ల అనేక ప్రాంతాల్లో కరెంటు పోల్లు విరిగిపోయి ఇండ్లపై పడ్డాయనివాటిని పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉందని సందర్భంగా ఆయన తెలిపారు.అలాగే పలు కాలనీలలో ఇప్పటికే పాతకాలం కరెంటు స్తంభాలను తీసేసి కొత్త వాటిని వేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా 19వ వార్డులోని అంబేద్కర్ నగర్ కాలనీలో పాత స్తంభాలల స్థానంలో కొత్త వాటిని వేయాల్సిన అవసరం ఉందని సందర్భంగా తెలిపారు. అలాగే వడగండ్ల వానతో చేతికొచ్చిన వరి పంట పొట్ట దశలో ఉండడంతో వరి చేలు ధ్వంసమయ్య ప్రమాదం ఉందని దీంతో వరి నాటు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి రిపోర్ట్ చేసి వరి సాగు చేసిన రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని సందర్భంగా కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులుదాసరి ప్రశాంత్, సిద్దిపేట అర్బన్ కమిటీ సభ్యులుకొండం సంజు కుమార్,నాయకులు భరత్, అరుణ్,చింటూ పాల్గొన్నారు.

## వడ్డేపల్లి గ్రామంలో ఘనంగా వీరభద్ర స్వామి రథోత్సవ ఉత్సవాలు

*** అగ్నిగుండాలు తొక్కిన గ్రామ ప్రజలు**

**రాయపోల్, మార్చి 20 (ప్రజా జ్యోతి)** రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో రెండు రోజులపాటు జరిగిన వీరభద్రస్వామి ఉత్సవాలు బుధవారంముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన బుధవారం ఉదయం పురోహితులు, భక్తులు అగ్నిగుండాలు తొక్కే కార్యక్రమం నిర్వహించారు. పలువురు భక్తులు అగ్నిగుండాలను తొక్కి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారి రథోత్సవాన్ని గ్రామంలోని వీధులలో తిరిగి దేవా స్థానం వరకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. ఉత్సవాలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో మంత్రి

**అల్లాదుర్గం మార్చ్ 20 (ప్రజాజ్యోతి):** మెదక్ జిల్లా అల్లాదుర్గం లో వెలసిన పురాతన వెంకటేశ్వర ఆలయంలో గజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర ఆరోగ్య, సైన్స్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా యంత్ర ప్రతిష్ట, హోమం, సుదర్శన హోమం, ఆవాహిత దేవత పూజ, కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పురాతన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆలయ కమిటీ వేద ఉచ్చరణతో మంత్రి గారిని స్వాగతం పలికి ఘనంగా సన్మానం చేశారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన స్వామివారిని వేడుకున్నారు.
కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సదానందం సోదరుని కుమార్తె ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించి వారిని ఓదార్చారు. అన్ని విధాల అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అభిలాష్ రెడ్డి, ఎంపిటిసి విట్టల్ రెడ్డి, దుర్గయ్య, నాయకులు శ్రీనివాస్, మహేష్, శ్రీశైలం, బాల్ రాజు, సంగమేశ్వర్, నాగయ్య, సాయి రెడ్డి, తదితరులు ఉన్నారు.



# బీజేపీ 400 ఎంపీ స్థానాలు గెలవడం ఖాయం



బిజెపి మెదక్ ఎంపీఅభ్యర్థి రఘునందన్ రావు

**సిద్దిపేట మర్చి 20 (ప్రజాజ్యోతి):** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బాటలోనే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి నడుస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే, మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు విమర్శించారు.బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న అనంతరం మీడియాతో రఘునందన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపారు. కాంగ్రెస్ అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇంతవరకు రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రోటోకాల్ పాటించడం లేదని విమర్శించారు. రైలును తీసుకువచ్చిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారే దక్కుతుందన్నారు.రానున్న ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్‌పై కాషాయ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నాయకులు తోడుపు నూరి వెంకటేశం, వంగ రామచందర్ రెడ్డి, పత్రి శ్రీనివాస్ యాదవ్, కొత్తపల్లి వేణుగోపాల్, గోని మార్కండేయులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగోని పద్మా లింగం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న వెంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట పట్టణంలోని స్థానిక పాత వెంకటేశ్వర ఆలయ 54 వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగముగా మూడవ రోజు ఉదయం లక్ష్మీ హవనం నిర్వహించి తదుపరి ఎదుర్కోల్లు చేసుకొని అంగరంగ వైభవంగా శ్రీ భూ నీలా సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణం శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి వారి అధ్వర్యంలో జరిపించారని ఆలయ గౌరవ అధ్యక్షులు గంప శ్రీనివాస్ అధ్యక్షులు మాంకాల నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణ మొట్ట మొదటి వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఈ ఆలయమని ఈ సంవత్సరం 54 వార్షిక బ్రహ్మోత్సవాలు జరుపుకుంటున్న సందర్భముగా ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి చేదోడు వాదోడుగా ఉంది సహాయ సహకారాలు అందించిన వారికి ఆలయ పాలక మండలి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకలాపాల అధ్యక్షులు పుల్లూరి శివకుమార్, యాద శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొర్థివాడ శ్రీనివాస్, కోశాధికారి అర్వపల్లి గౌరీశంకర్, పీఆర్వో మరియాల వీరేశం, కార్యవర్గ ,సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**ప్రజాజ్యోతి, సిద్దిపేట, కొండపాక :** సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి పౌరులు, రాజకీయ నాయకులు అందరూ పోలీసులకు సహకరించాలని సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. విద్యాసాగర్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. జూన్ 4వ తేదీ వరకు ఎన్నికల నియమావళి అమలులో ఉంటుందన్నారు. అప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఏలాంటి ధర్నాలు, నిరసనలు తెలుపకూడదని పేర్కొన్నారు. సెక్షన్ 144, 188 అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు.

**సభలు సమావేశాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి**

రాజకీయ పార్టీల నాయకులు సభలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ముందస్తు అనుమతి తప్పనిసరి పొందాలని సిఐ విద్యాసాగర్ తెలిపారు. రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకుంటే ముందు దరఖాస్తు చేసుకున్న రాజకీయ పార్టీకి సమావేశాలకు అనుమతి ఇస్తామన్నారు. లేని యెడల సుమోటోగా కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. సెంట్రల్ ఆర్మ్ ఫోర్సు తో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఐ తెలిపారు. 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గజ్వేల్, సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నందున 6 మార్గాలలో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

**రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దు**

రాజకీయ పార్టీల నాయకులు ఎక్స్( ట్విట్టర్ ), వాట్సఅప్ తదితర సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే పోస్టులను పెట్టకూడదని సీఐ విద్యాసాగర్ సూచించారు. ప్రచారానికే సోషల్ మీడియాను పరిమితం చేసుకోవాలన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే పోస్టులను అనుమతించొద్దన్నారు. గ్రూపు అడ్మిన్లు బాధ్యత తీసుకొని అనవసర మెసేజ్లపై నిఘా పెట్టాలన్నారు. వివాదాస్పద వ్యక్తులను గ్రూపు నుండి తొలగించాలని గ్రూప్ అడ్మిన్ లకు సీఐ సూచించారు. పెద్ద మొత్తంలో నగదు తరలిస్తూ పట్టుబడి ఇబ్బంది పడకూడదని, 50 వేలకు మించి తీసుకువెళ్తే విలువైన పత్రాలు ఎఫ్ ఎస్ సి,ఎస్ ఎస్ టి బృందాలకు చూపించాలన్నారు. ఆధారాలు లేని నగదును సీజ్ చేసి కలెక్టర్ ఆఫీసులో డిపాజిట్ చేస్తామన్నారు. 24 గంటల లోపు సంబంధిత విలువైన పత్రాలు చూపించి తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. పెళ్లిళ్లు, గృహప్రవేశాలకు నిర్వహించుకునే సామాన్య ప్రజలు నగదు తరలింపులో జాగ్రత్తలు వహించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సహకరించాలని సిఐ కోరారు.

# స్వయం ఉపాధి మార్గాలు భవితకు సోపానాలు

*** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయగిరి భిక్షపతి**




**హుస్నాబాద్, మార్చి 20 (ప్రజా జ్యోతి):** ఉద్యోగాలకన్నా స్వయం ఉపాధి మార్గాలు తృప్తినిస్తాయని, ఉన్నత స్థానాలకు చేరుస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయగిరి భిక్షపతి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్మెంట్ విభాగం తరపున విద్యార్థులు క్షేత్ర సందర్శనలో భాగంగా బుధవారం స్థానిక పాల శీతలీకరణ కేంద్రాన్ని సందర్శించడమైనది. వివిధ గ్రామాల నుండి పాలు సేకరించే విధానాన్ని వాటిని శీతలీకరించి కాపాడే విధానాన్ని నిర్వాహకులు నాగయ్య, తిరుపతి రెడ్డి, రాంరెడ్డి వివరించారు. పాడి ఉత్పత్తి దారులైన రైతులకు, పాడి పశువుల అభివృద్ధికి అందించే సహాయ పథకాల గురించి, పాల ఉత్పత్తుల గురించి విద్యార్థులకు విశ్లేషించి చెప్పారు. ఈ సందర్భంగా ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్మెంట్ విభాగం బాధ్యురాలు డా. పంజాల పద్మ మాట్లాడుతూ భారతదేశంలో డైరీ పరిశ్రమ ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు ఆ అవకాశాలను అందుకొని గొప్పగా ఎదగాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి బూర్ల వేంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉండే వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ద్వారా ఉపాధి పొంది దేశాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, వృక్ష శాస్త్ర విభాగాధిపతి అసోసియేట్ ప్రొఫెసర్ ఏలూరి కోమల, ఐక్యుఏసి కోఆర్డినేటర్ రేణుక, అధ్యాపకులు రాజ్యలక్ష్మి, జ్యోత్స్న, సుమలత, శ్రీనివాస్, చుక్క రమేష్, నవీన్, సదానందం, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా, రియల్ ఎస్టేట్ అక్రమార్కులపై చర్యలు చేపట్టాలి

*** ఎల్లమ్మ చెరువు వాగు ఆక్రమణపై స్పందించిన ఆర్డీవో రాంమూర్తి, తహశీల్దార్ రవిందర్ రెడ్డి**

*** రెవెన్యూ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్**

**హుస్నాబాద్, మార్చి 20 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు పందిల్ల రోడ్యాం వద్దనున్న వాగులో ఇసుక దందా జోరుగా నడిపి అక్రమంగా మట్టి పోసిన పోలు కొమురయ్య పనితీరుపై గత ఏడాది డిసెంబర్ 4నసిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ సిపిఐ నాయకులతో కలిసి సందర్శించినట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగులో బ్రిడ్జిపై లెవల్ ఎత్తు వరకు నల్లమట్టి, మొరం పోయడం వల్ల వర్షాలకు వచ్చే వరద ఉధృతితో బ్రిడ్జితో పాటు రెణుక ఎల్లమ్మ వాగులో ఇటీవల నిర్మాణం చేసిన మూడు చెక్ డ్యాం తెగిపోయే ప్రమాదం ఉందని ప్రజలకు నష్టం వాటిల్లే పనులను వ్యతిరేకిస్తు హుస్నాబాద్ ఆర్డీవో, తహశీల్దార్ రెవెన్యూ సిబ్బందికి సిపిఐ హుస్నాబాద్ మండల సమితి ఫిర్యాదు చేసిన అప్పటి ఆర్డీవో ఏమాత్రం స్పందించకపోవడంతో ఎల్లమ్మ వాగులో ఇసుక మాఫియా నడిపించిన రియల్ ఎస్టేట్ వ్యాపారి పోలు కొమురయ్య మరింత రెచ్చిపోయి వాగులో రియల్ ఎస్టేట్ పనులు వేగవంతంగా నడిపించాడాన్నీ ప్రజలకు నష్టం వాటిల్లే పనులను వ్యతిరేకిస్తు ఈనెల18 సోమవారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్ ప్రతినిధి బృందం నూతన ఆర్డీవో రాంమూర్తి, తహశీల్దార్ రవిందర్ రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే స్పందించిన అధికారులు బుధవారం విచారణ జరిపించి రెణుక ఎల్లమ్మ వాగులో అక్రమంగా పోసిన మట్టిని తొలగించేందుకు కృషి చేసిన హుస్నాబాద్ నూతన ఆర్డీవో రాంమూర్తి, తహశీల్దార్ రవిందర్ రెడ్డి రెవెన్యూ ఆర్ఐ పిల్లి రాజయ్య, సర్వేయర్ లక్ష్మి నారాయణ,సిపిఐ తరపున రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.




## నాబార్డుతో గ్రామాలు అభివృద్ధి

**జగదేవపూర్, మార్చి20(ప్రజాజ్యోతి):** నా బార్డ్ కృషితో నాలుగు గ్రామాల రైతులు వాటర్ షేడ్ పథకం ద్వారా అభివృద్ధి చెందారని నాబార్డ్ సేవలు అభినందనీయమని పీస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య అన్నారు. బుధవారం జగదేవపూర్ మండల కేంద్రంలో గల పీస్ కార్యాలయంలో నాబార్డ్ గోద్రెజ్ వారి ఆధ్వర్యంలో మాందాపూర్ పలుగుగడ్డ మునిగడప గొల్లపల్లి గ్రామాల్లో చేపట్టిన వాటర్ షేడ్ ప్రాజెక్ట్ కమిటీ సభ్యులు రైతులతో ముగింపు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పీస్ డైరెక్టర్ నిమ్మయ్య నాబార్డ్ ప్రతినిధి సుశీల్ త్రిపార్టీ లు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా పలు గ్రామాల్లో చేపట్టిన వాటర్ షేడ్ ప్రాజెక్టులను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందారని తెలిపారు ప్రతి నీటి బొట్టు ఎంత విలువైందో గుర్తించినప్పుడే మానవ మానగడ ముందుకు సాగుతుంది అన్నారు. ఏర్పాటు చేసిన వాటర్ షేడ్ ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం హాజరైన అతిథులకు వాటర్ షేడ్ ప్రాజెక్ట్ కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి పూల బోకేలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గోద్రెజ్ కంపెనీ ప్రతినిధి డిసిసిబి బ్యాంక్ మేనేజర్ నాగభూషణం వాటర్ షెడ్యూల్ లక్ష్మి స్వరూప పీస్ సిబ్బంది శోభ వెంకటలక్ష్మి నాగమణి భాగ్యలక్ష్మి కొంపెల్లి మహేష్ రాజు ప్రాజెక్టు సభ్యులు రవి ముత్యం శ్రీను మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీని సన్మానించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు



**కొమురవెల్లి మార్చ్ 20,(ప్రజాజ్యోతి):** కొమురవెల్లి మండల కేంద్రంలోని బుధవారం రోజున ఏర్పటు చేసిన సవేశంలో నూతనంగా ఎన్నుకోబడిన గౌడ సంఘం 43 మంది కమిటీ సభ్యులను అధ్యక్షులను కార్యవర్గ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ కొమరవెల్లి మండల అధ్యక్షుడు గిసా బిక్షపతి మరియు కొమురవెల్లి గ్రామ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు స్వాములపల్లి కానకచారి శాలువతో సన్మానించి నూతనంగా ఎన్నుకోబడిన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి ఎప్పుడూ తమ సహకారం ఉంటుందని తెలియజేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ కొమురవెల్లి మండల కేంద్రంలోని గౌడ సంఘం 43 మందితో ఏర్పాటు చేసుకున్న నూతన కమిటీని సన్మానించినందుకు మా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఎప్పటికీ మా కమిటీ సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తానని కోరారు ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు జనరల్ సెక్రెటరీ కోశాధికారి కార్యదర్శులు సహాయ సలహాదారులు కార్యవర్గ సభ్యులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు హర్షనీయం

**పట్టణ బిజెపి అధ్యక్షుడు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్**



**హుస్నాబాద్, మార్చి 20 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు, వృక్ష ప్రదాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి గత నాలుగు సంవత్సరాల నుండి హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల, బాటసారుల దాహార్తి తీర్చటం కోసం చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేస్తూ కృషి చేస్తుండడం అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా హుస్నాబాద్ పట్టణం లోని మల్లెచెట్టు చౌరస్తా, ప్రభుత్వ హాస్పిటల్ వద్ద బుధవారం చలివెంద్రాలను ఏర్పాటు చేయటం సంతోషదాయకం అని పట్టణ బిజెపి కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ అన్నారు.అనంతరం జన్నపురెడ్డి సురేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరుమల, స్వరూప, సమయ్య, లక్ష్మణ్, చందు, భూషంకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని పార్టీలు మారిన పేదరికం బతుకులు మారవు

**రాయపోల్ మార్చి 20 (ప్రజా జ్యోతి)**ఎన్ని పార్టీలు మారినా పేదరిక బతుకులు మాత్రం మారుతలేవని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు అన్నాడు. ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ పేదరికం, బీదరికం, కష్టం తెలియకుండా కన్న వారిపై ఆధారపడి పెరిగేవాడు ఒకడైతే, కాలే కడుపు కోసం కష్టపడే వాడు ఒకడు, ఖరీదైన కార్లు, ఖద్దర్ బట్టలు ఉన్నోడు ఒకడైతే, కాలికి వేసుకోవడానికి కనీసం చెప్పులు లేనోడు ఒకడు, పనిపాట లేక పట్టణాలనే పనిగా చేసుకొని తిరిగేవాడు ఒకడైతే, పొట్టకూటి కోసం పట్టణాలు వలస వెళ్ళేవాడు ఒకడు, ఏసీ గోడల్లో ఆనందాన్ని అనుభవిస్తూ పెరిగే వాడు ఒకడైతే, మండే ఎండలో బల్యామే బలిపశువుగా పనిచేసేవాడు ఒకడు, బంగారు ఉంగరాలు గమ్మత్తుగా పెట్టేవాడు ఒకడైతే, పిల్లల కొరకు పాల డబ్బా కొనడానికి పైసలు లేనోడు ఒకడు, బ్రతుకు కోసం కొంతమంది మెతుకు కోసం, కొంతమంది పిడికెడు ఆత్మగౌరవం కోసం చేస్తున్నా పోరాటం, ఎన్నడు తీరని ఆరాటంగా మారిపోయిందన్నారు.

## పొరపాట్లకు తావు లేకుండా పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించాలి

వికారాబాద్ ప్రతినిధి మార్చి20( ప్రజా జ్యోతి): జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ లో గత అనుభవాలను దృష్టి లో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. బుధవారం ఉదయం విద్యా శాఖ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నా పత్రాల తరలింపులో



ఫోర్ వీలర్ (కార్) వెహికల్ లోనే పూర్తి పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల తో పరీక్ష కేంద్రాలకు తరలించాలని , పరీక్షలు పూర్తి అయిన తర్వాత హ్యాండ్ ఓవర్ చేసే వరకు పరీక్ష సెంటర్ విడిచి వెళ్లరాదని, చీఫ్ సుపరింటేన్డేంట్ లు తహసిల్దార్లు. పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు. ఎస్ ఎచ్ ఓ, సిట్టింగ్ స్క్వాడ్, డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయం తో పరిక్షల నిర్వహణ జరగాలన్నారు. డ్యూటీ లో ఉండే ఎ ఎన్ ఏం లు , అంగన్వాడి సిబ్బంది ఎవ్వరు కూడా మొబైల్ ఫోన్ లు వాడరాదని ఆదేశించారు.
జిల్లా ఎస్ పి ఎన్. కోటి రెడ్డి మాట్లాడుతూ జిల్లా లో ఉండే 80 సెంటర్లలో చెక్ చేయడం జరుగుతుందని, పోలీస్ సిబ్బంది ని నియమించడం జరిగిందని. పూర్తి ఎస్కార్ట్ తో పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నా పత్రాల తరలింపు జరుగుతుందని తెలిపారు.
జూమ్ మీటింగ్ లో జిల్లా విద్యా శాఖా అధికారి రేణుకాదేవి దేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మిషన్ భగీరథ వైస్ చైర్మన్

ఆమనగల్ ప్రతినిధి మార్చ్ 20 ప్రజా జ్యోతి ఇటీవల కాలంలో బిఎస్పి పార్టీకి రాజీనామా చేసి కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి అయినటువంటి మాజీ పోలీస్ ఉన్నతాధికారి ఆర్ఎస్.



ప్రవీణ్ కుమార్ గారిని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇంటిలో మర్యాదపూర్వకంగా కలిసి పార్లమెంట్ ఎన్నికల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా గలిపించుకుంటామని ఉప్పల వెంకటేష్ గారు అన్నారు.

## ఆలయ నిర్మాణానికి 50.000 రూ విరాళం అందజేసిన::మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్

ఆమనగల్ ప్రతినిధి మార్చి 20 ప్రజా జ్యోతి అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం ఆలయానికి మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ ఆలయ నిర్మాణానికి 50.000 వేల రూ"లతో 6 వేల ఇటుకల లారీ లోడు సామగ్రి విరాళం అందించారు.ఈ సందర్భంగా మల్లేష్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవ గుణం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ దయా జాలి కలిగి ఉండాలని అన్ని కులాల వారు మతాల వారు కలిసి



మెలిసి లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంలో స్నేహ పూర్వకంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబర్ సింగ్.మాజీ వార్డు మెంబర్ శంకర్.గ్రామ నాయకులు.శీవి శంకర్.మణిపాల్.రమేష్.శ్రీను.రాజేష్.పాప తదితరులు పాల్గొన్నారు

## కాలుష్యం కొర్రల్లో పచ్చని పంట పొలాలు

నందిగామ, మార్చి 20 (ప్రజాజ్యోతి): పచ్చని పంట పొలాల్లో కాలుష్యం విషం చిమ్ముతున్న లేదు బట్టీలు.. రోజుకు ఒక్కొక్కటిగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న లేదు బట్టీలు.. అధికారుల కనుసైలలో నడుస్తున్న లేదు భట్టీలు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని జంగాన్ గూడ గ్రామ శివారులో ఎక్కడ చూసినా లేదు బట్టీలు దర్శనం ఇస్తున్నాయి. రాత్రి వేళ లేదు బట్టీల నుండి కాలుష్యం పోగా విపరీతమైన చెడు గాలులు రావడంతో రాత్రివేళ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని జంగాన్ గూడ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులకు తెలిసి తెలియనట్టు నటిస్తున్నారు. ఇదంతా అధికారుల కనుసైలల్లో నడుస్తుందని గ్రామస్తులు తెలిపారు. పచ్చని పంట పొలాల్లో ఎక్కడ చూసినా నల్లగా మసివారి నట్టు ఉంటుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతి లేని లేదు బట్టిలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేని వేళలో జిల్లా కలెక్టర్ కు లేదు బట్టీలపై ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు.



# స్వేచ్ఛాయుత వాతావరణంలో పార్లమెంటు ఎన్నికల నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి

### - పర్మిషన్ లేకుండా ఎలాంటి సభలు ర్యాలీలు నిర్వహించడానికి వీలు లేదు
### - మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి
### - జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి20(ప్రజా జ్యోతి): జిల్లాలో జరిగే పార్లమెంటు ఎన్నికలను పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు బాధ్యత తో పని చేయాలనీ, వారికీ సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారము ఐ డి ఓ సి సమావేశం హాలు నందు సెక్టోరియాల్ అధికారులు , ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్విలేయన్స్, వీడియో వివింగ్ సర్వేలేన్స్, బృందాలతో సమావేశం నిర్వహించి ఎన్నికల విదులపై అవగాహన కల్పించారు. తెలంగాణ పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 16న విడుదల అయినందున, అప్పటి నుండి జూన్ 6 వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్, నిబంధనలు అమల్లోకి వచ్చినందున జిల్లా లో వికారాబాద్,కోడంగల్, పరిగి, తాండూర్ నియోజకవర్గాలలో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. అధికారులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎమ్ సిసి) నిబంధనలు, సెక్టోరియాల్, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలేయన్స్ టీం బాధ్యతల ను తెలియజేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికి సమానంగా వర్తిస్తుందని సూచించారు. జిల్లాలో 6 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, ఎస్ ఎస్ టి 6, మూడు షిఫ్టులలో 24 గంటల పర్యవేక్షణ చేస్తుంటాయని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు వాహనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిఘా బృందాలు తమకు కేటాయించిన ప్రదేశాల్లో విధుల నిర్వహణ చేయాలన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా కేటాయించిన బృందాలు పని చేసే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఆర్ఓ లు నిఘా బృందాల పర్యవేక్షణ చేయాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తి చేయాలన్నారు.



ఏఆర్ఓలు, పోలీస్ అధికారులు తమ పరిధిలోని ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, మౌళిక సదుపాయాల పరంగా, భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి కార్యాచరణ చేయాలన్నారు. మీ పరిదిలో పర్మిష న్ లేకుండా ఎలాంటి ర్యాలి , సభలు, సమావేశాలు జరగడానికి వీలు లేదన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యా%శీ%గులకు హెూం ఓటింగ్ నిమిత్తం ఫారం -12డి లను ఇంటింటికి అందజే సి రసీదు తీసుకోవాలన్నారు.
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎన్. కోటి రెడ్డి మాట్లాడుతూ, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. సెక్టార్ అధికారులు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీం లు క్షుణంగా అద్యయనం చేసి పోలీస్, రెవెన్యూ సమన్వయము తో పని చేయాలన్నారు. అక్రమ నగదు, లిక్కర్, ప్రలోభాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 6 ఎఫ్ఎస్టి, 6 ఎస్ ఎస్ ఎస్టి, 2 టీము లు ఏర్పాటు చేసినట్లు, 24 గంటల నిఘా ఉంచినట్లు తెలిపారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా



చూడాలన్నారు. ప్రజలతో మర్యాదగా మెదగాలన్నారు. అనుమానిత రవాణా పట్ల చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రచార సామాగ్రిపై ప్రచురణకర్త పేరు, వివరాలు లేకుంటే సీజ్ చేయాలన్నారు. సీజర్ సమయంలో అన్ని నియమ నిబంధనలను పాటించాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ వీర కాంతం, రాం రెడ్డి ఎన్నికల నిర్వహణ పై శిక్షణ నిచ్చారు.
సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, ఆర్ డి ఓ వాసు చంద్ర, జాడ్ పి సి ఇ ఓ సుదీర్ , కార్మిక శాఖ శ్రీనివాస్ రావు , ఎన్నికల విభాగం సుపరింటేన్డేంట్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్

ప్రజా జ్యోతి మార్చు20/ తలకొండపల్లి) బుధవారం కల్వకుర్తి నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్లి పలు శుభ కార్యక్రమాలలో



పాల్గొనడం జరిగింది. రాంనుంతల డీఎంకే ఫంక్షన్ హాల్ లో తలకొండపల్లి మండలం వెంకటాపురం గ్రామ వాస్తవ్యులు ఆయిల్ చంద్రయ్య గౌడ్ కుమారుడు రాజేందర్ గౌడ్ అనిత ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వెల్జాల్ గ్రామంలో ఆయిల్ రామస్వామి గౌడ్ నూతన గృహప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,ప్రకాష్ గౌడ్,వెంకటయ్య గౌడ్,తిరుపతి గౌడ్,ప్రహ్లాద్ గౌడ్,ఆసీబ్ తదితరులు పాల్గొన్నారు

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

### మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి

కీసర. మార్చి. 20(ప్రజా జ్యోతి) నాగారం పురపాలక సంఘంలోని పెద్ద కప్పు నాలా వద్ద చెత్త పడుతున్న ప్రదేశాన్ని బుదవారం మున్సిపల్ చైర్మన్ శుభ్రం చేయించి చేపించి చెట్లను నాటించారు నాగారం మున్సిపాలిటీ పరిధిలోని



వ్యాపార సముదాయలలో 120 మై క్రాన్స్ కంటే తక్కువగా ప్లాస్టిక్ ఉపయోగిస్తున్న షాపులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ ఇంటింటికి వచ్చే డోర్ టు డోర్ ఆటో వారికి చెత్తను ఇవ్వగలరని అలా ఇవ్వకుండా బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసిన వారికి జరిమానా



విధించడం జరుగుతుందని,ప్రతి ఒక్కరూ డోర్ టు డోర్ ఆటో వాళ్లకి చెత్తను ఇవ్వడం వల్ల మన మున్సిపాలిటీలో ఉన్నటువంటి కాలనీలకు క్లీనింగ్ తొందరగా అయ్యే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఇందుమూలంగా ఈ రోజు మొత్తం ప్లాస్టిక్ కవర్లు ఉపయోగిస్తున్నటువంటి షాపు యజమానులకు 25,500 /- రూపాయలు జరిమానా విధించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## అభివృద్ధి నిర్మాణ పనుల పేరుతో లక్షల దోపిడీ

### చెరువులను, కుంటలను కబ్జాలు చేసి కోట్లు గడించిన స్థానిక బిఆర్ఎస్ నాయకులు..
### కబ్జాలన్నీ వెలికి తీసి కబ్జా చేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటాం...
### కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లో మేఘా ఇంజనీరింగ్ నిర్మాణాలన్నీ నాణ్యత లోపంతో తయారైనవేనని, కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టులు కూడా అలాగే కట్టారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజ



మెత్తారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బుధవారం కూకట్ పల్లి నియోజక వర్గ%శీ% బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని సేవాలాల్ నగర్, రాఘవేంద్ర నగర్లలో బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీల్లో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జీవో నెంబర్ 58, 59 ద్వారా పేదలు నివసిస్తున్న ఇండ్లను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రయత్నిస్తా మన్నారు. అదే విధంగా కొత్త రేషన్ కార్డులను జారీ చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. స్థానిక కాముని చెరువు వద్ద నిర్మిస్తున్న ఎస్టిపి పైప్ లైన్ పూర్తి నాణ్యత లోపంతో నిర్మాణం చేస్తున్నారని విమర్శిం చారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు హామీల్లో ఇప్పటికే ఐదు హామీలు అమలు చేశామని, ఆరవ పథకం కూడా త్వరలోనే అమలు చేస్తామని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎమ్మెల్యే, స్థానిక



కార్పొరేటర్లు చెరువులు, కుంటలు, ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ తో పాటు ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జా చేసి కోట్లకు పడగలెత్తారని విమర్శించారు. ఈ కబ్జాలన్నిటిపై చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ దృష్టికి, ప్రభుత్వ సలహాదారు వేం సురేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి తగిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఆయన ప్రజలను కార్యకర్త లను కోరారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, గొట్టుముక్కల వెంకట్రావు, తూము వేణు, నాగిరెడ్డి, శేరి సతీష్ రెడ్డి, గోపిశెట్టి దినేష్ కుమార్, ప్రతాప్ రెడ్డి, కృష్ణ రాజ్ పుత్, ప్రవీణ్, మేకల రమేష్, మహిళ నాయకురాలు పుష్పా రెడ్డి, జ్యోతి, రేష్మ, కృష్ణవేణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు...

కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) : బీజేపీ మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ జన్మదినోత్సవం సందర్భంగా శామీర్ పేట లో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ నివాసంలో కూకట్



పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఈటెల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మండలి దయాకర్, కొల్లా శంకర్, అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు, ఆవుల రంగబాబు మధుసూదన్ రెడ్డి, పులగం సుబ్బు, విజయ్, సంతోష్, వీర మహిళలు మహాలక్ష్మి, లక్ష్మీ మరియు కూకట్ పల్లి నియోజకవర్గం బీజెపి నాయకులు హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిచండి

### ఎమ్మెల్యే మాధవర కృష్ణారావు...

కూకట్ పల్లి, మార్చి 20 (ప్రజా జ్యోతి) : బీఆర్ఎస్ గత పదేళ్లలో పాలనలో చేసిన అభివృద్ధిని చూసి పార్లమెంటులో తన వానిని వినిపించేందుకు రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపంచాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారంనియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గం వేల కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్నా ఆనాటి మంత్రి కేటీఆర్ వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి అభివృద్ధికి సహకరించారని, దీనికి కృతజ్ఞతగా అందరం కలిసి తిరిగి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశాలకి రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల హక్కుల సాధన కోసం చలో హైదరాబాద్

### - కార్మికులు భారీగా తరలి రావాలంటే పిలుపు
### -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్

తాండూరు మార్చి 20 ప్రజా జ్యోతి :- గ్రామపంచాయతీ కార్మికుల హక్కుల సాధన కోసం నేడు జరుప తలపెట్టిన చెలో హైదరాబాద్



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తరపున నిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను నమ్మించి మోసం చేయడం జరిగిందని గుర్తు చేశారు. అట్టి ప్రభుత్వానికి కార్మికులు పెద్ద ఎత్తున ఏకమై బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల వ్యవధిలోనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చలేదని విమర్శించారు. నేటి చలో హైదరాబాద్ కార్యక్రన్ని విజయవంతం చేద్దామని కోరారు.

## సాఫీగా మండల సర్వసభ్య సమావేశం

యాలాల్ మార్చి 20 ప్రజా జ్యోతి యాలాల మండల సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా సాగింది. ఎంపీపీ బాలేశ్వర్ గుప్త అధ్యక్షతన సాగిన ఈ సమావేశంలో ఎంపీడీవో పుష్పలీల, డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఎంపీటీసీలు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఎంపీటీసీ కర్ణం పురుషోత్తమరావు రైతు బీమా వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బెన్నూరులో ఒక రైతుకు రైతు బీమా ఇంతవరకు రాకపోవడం ఏమిటి అని అధికారులను ప్రశ్నించారు. డెత్ సర్టిఫికెట్



అందడంలో ఆలస్యం అయినందున రైతు బీమా అందలేదని అధికారులు తెలిపారు. ఎండాకాలం తీవ్ర రూపం దాలిస్తున్న ఈ తరుణంలో కరెంటు కోతలు లేకుండా సరియైన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అధికారులకు సూచించారు. దోమల నివారణకు పకడ్బందీ చర్యలను తీసుకోవాలన్నారు. నీటి సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు ప్రతి పల్లెలో అనునిత్యం ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలో పాల్గొన్న

### లితాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

బషీరాబాద్ మార్చ్ 20 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం కోత్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ తల్లి మరణించగా, విషయం తెలుసుకుని వారి గ్రామానికి వెళ్ళి, మృతదేహానికి



నివాళులర్పించి అంత్యక్రియల్లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాజీ సర్పంచులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ సెంటర్ ప్రారంభించిన

వికారాబాద్ ప్రతినిధి,మార్చి 20(ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యములో వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ (ఎం సి ఎం సి), మీడియా సెంటర్ ను బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎం సి ఎం సి పనితీరును సంబందించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సంబందించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ, సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్, జిల్లా పౌర సంబంధాల అధికారిణి చెన్నమ్మ, ప్రభాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లల కోసం ఫోటో షూట్ స్టూడియోను ప్రారంభించిన

కొత్తూరు మార్చి 20 (ప్రజా జ్యోతి) రంగ రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో సి.ఎస్.కె విల్లాలో చిన్న పిల్లల కోసం ఫోటో షూట్ స్టూడియో ను షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,కేశంపెట్ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి ప్రారంభించారు.

### మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించిన
## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

- మృతిని కుటుంబానికి 50కిలోల రైస్ అందజేత
- ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు పరామర్శ
- భవిష్యత్‌లో తన వంతుగా ఆదుకుంటామని హామీ
- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్



**జమ్మికుంట, మార్చి20( ప్రజా జ్యోతి):** ఇటీవల ఇల్లందకుంట మండల కేంద్రంలో ట్రాక్టర్ ప్రమాదంలో మరణించిన కనగర్తి గ్రామానికి చెందిన కంచం హరీష్ కుటుంబ సభ్యులతో హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఫోన్ చేసి పరామర్శించారు...ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యుల తో మాట్లాడుతూ భవిష్యత్తు లో ప్రభుత్వ పరంగా తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు..బుధవారం రోజు కనగర్తి గ్రామానికి చెందిన కరీంనగర్ జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ తో కుటుంబ సభ్యులకు 50కిలోల రైస్ అందజేశారు...ఈ కార్యక్రమంలో రామంచ రాములు, సామాను అరుణ్, ముద్ర బోయిన స్వామి, జీడి సదానందం, ఆకినాపల్లి వెంకటేష్, అనగాల అరవింద్, ఉప్పుల జనార్దన్ రెడ్డి, రామిడి వీరారెడ్డి, మట్టరాజు వడిజ సదానందం, సంజీవరెడ్డి, లింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు ఏవి?

- సంఘాలకు ఎన్నికలు జరిగి 14 ఏళ్లు
- కాంగ్రెస్ సర్కార్ పునరుద్ధరిస్తుందా.?



**మంథని, మార్చి 20 (ప్రజా జ్యోతి)** సాగునీటి వినియోగదారుల సంఘాలకు 14 ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడే ఏర్పాటు చేసిన ఈ సంఘాల పునరుద్ధరణ పై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆదర్శ రైతుల వ్యవస్థను రద్దు చేసి, రైతుబంధు సమితులను ఏర్పాటు చేశారు. శ్రీరాంసాగర్, కాకతీయ కాల్వలతో పాటు కొత్తగా ప్రాజెక్టుల నిర్మాణం, పునరుద్ధరణ ప నులు చేపట్టిన ప్రభుత్వం నీటి వినియోగంపై పర్యవేక్షణ కోసం సాగునీటి సంఘాల పునరుద్ధరణ చేపడితే బాగుండేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**100 ఎకరాల ఆయకట్టుకు ఓ సంఘం**

సాగునీటి వినియోగదారుల సంఘం ఏర్పాటుకు కనీసం 100 ఎకరాల ఆయకట్టు ఉండాలనే ప్రాతిపదిక అమలు చేశారు. ఆ కాల్వ ఆయకట్టు పరిధిలో ఉండి, 18 ఏళ్లు పైబడిన వారికే ఓటరుగా పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ఆయా సంఘాల పరిధిలోని ఓటర్లు తమ సంఘ ప్రాదేశిక సభ్యుడిని, ప్రాదేశిక సభ్యులంతా చైర్మన్‌ను ఎన్నుకునేవారు. రెండేళ్లకు 1/3 వంతు సభ్యులు పదవీ విరమణ చేసేలా మార్గదర్శకాలు రూపొందించారు.

**ఒక్కో సంఘంలో 12 మంది సభ్యులు**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 180 సాగునీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేశారు. ఒక్కో సంఘంలో 12 మంది ప్రాదేశిక సభ్యులున్నారు. ఇలా 10 సాగునీటి సంఘాల చైర్మన్లు, ఓ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌ను ఎన్నుకుంటారు. 18 మంది డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు ఓ ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌ను ఎన్నుకున్నారు. 1997లో తొలిసారి సంఘం ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత 2003లో రెండోసారి నిర్వహించారు. రొటేషన్ పద్ధతిన 2010లో నిర్వహించేందుకు అప్పటి అధికార యంత్రాంగం అవసరమైన ఏర్పాట్లు చేసింది. అనూహ్యంగా ప్రభుత్వం పాత కమిటీలనే మరో ఏడాది (2011 జనవరి) పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత మరో ఏడాది (2012 జనవరి31)కి పెంచుతూ ఆదేశాలిచ్చింది. అనంతరం ఆ ఊసే ఎత్తలేదు. కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రంగంపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టిన నేపథ్యంలో అందులో భాగమైన సాగునీటి వినియోగదారులతో సంఘాలను ఏర్పాటు చేస్తే నీటి వినియోగంపై పర్యవేక్షించే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

## వేసవిలో మంచినీటి సమస్యలు తలెత్తనివ్వం



**సుల్తానాబాద్ మార్చ్ 20( ప్రజా జ్యోతి)** వేసవిలో మంచినీటి సమస్యలు తలెత్తనివ్వకుండా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. బుధవారం స్థానిక శివాలయం సమీపాన సిసి రోడ్డు క్రింద మంచినీటి పైప్ లైన్ గత కొన్ని రోజులుగా లీకై నీరు వృధాగా పోతుండడంతో డ్రిల్ మిషన్ సహాయంతో సిసి రోడ్డును కట్ చేసి పైపు లైన్ లీకేజీ మరమ్మత్తులు చేపట్టి యధావిధిగా మంచినీటిని అందిస్తున్నట్లు పేర్కొన్నారు ఎక్కడ లీకేజీ ఉన్న తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేపట్టి మంచినీరు అందించేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నోటి వ్యాధులు తలెత్తకుండా
## తరచుగ దంత వైద్య పరీక్షలు చేసుకోవాలి

- సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు





**సుల్తానాబాద్,మార్చ్ 20 (ప్రజా జ్యోతి ):** మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఉండాలంటే తరచూ దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ తో కలిసి దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు దంత వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. అంతకుముందు ఎమ్మెల్యే హరీష్ బాబు జ్యోతి వెలిగించి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మనిషి జీవితంలో సంపూర్ణ ఆరోగ్యవం తులుగా ఉండాలంటే దంతాలను శు భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులకు చిరుతిళ్ళు అలవాట్లు అధికంగా ఉంటాయి కాబట్టి తల్లిదండ్రులు దంతాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే తల్లిదండ్రులు సైతం నోటి వ్యాధులు తలెత్తకుండా ఉండాలంటే తరచు దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం సైతం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో దంత వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్యులను నియమించాలని కోరారు. ఇందుకోసం భవిష్యత్తులో అసెంబ్లీలో పోరాటం చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. డైరెక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఇండియన్ పబ్లిక్ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన మణిదీప్ ఈ పాఠశాలను ఎంపిక చేసుకుని ఇక్కడ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, టి డి ఎస్ ఏ ఉపాధ్యక్షురాలు డాక్టర్ శ్రీజ గజవెల్లి,దంత వైద్యురాలు మహాలక్ష్మి, డాక్టర్ విగ్నేష్ గౌడ్ జూలూరి, సుల్తానాబాద్ మండలం ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**కథలాపూర్, మార్చి 20(ప్రజాజ్యోతి):** క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం భూషణ్రావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కేపిఎల్ సీజన్2 ను ఆది శ్రీనివాస్ టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకుని, కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహాభావని పెంపొందిస్తాయని, శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడలు అవసరమన్నారు. క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. అంతకముందు మండల కేంద్రంలో నూతన కేఫ్, దులూరులో నూతనంగా ఏర్పాటు చేసిన రైస్ మిల్ ను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ తొట్ల అంజయ్య, మండల అధ్యక్షుడు కాయతి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, మాజీ మండలాధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, కల్లెడ గంగాధర్, మండల ఉపాధ్యక్షుడు వ్యగ్యారపు శ్రీహరి, సీనియర్ నాయకులు ఆల్లగొండ లింగం గౌడ్, పులి హరి ప్రసాద్, న్యావనంది శేఖర్, బైర మల్లేష్, బైర దేవ్ యాదవ్, యాగండ్ల రమేష్ గౌడ్, వంగ మహేష్, కున శ్రీనివాస్, అంబటి రాధాకృష్ణ, పూంద్ర నారాయణ, ఊరుమల్ల కృష్ణ చారి, వెలిచాల సత్యనారాయణ, జువ్వాజి రవీందర్, లోక నర్సారెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలఫ్ మెంట్ శిక్షణకు దరఖాస్తుల గడువు తేదీ పెంపు

- సింగరేణి ఆర్జీవన్ జిఎం శ్రీనివాస్



**గోదావరిఖని, మార్చి 20 (ప్రజా జ్యోతి)** ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు సింగరేణి ఆర్జీ-1 జియం చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. నైపుణ్యాభి వృద్ధి కోర్సులలో ఉచిత శిక్షణకు సంస్థ ఇచ్చిన గడువు ఈ నెల 15తో ముగిసిందని, సింగరేణి పరిసర ప్రాంత యువత విజ్ఞప్తి మేరకు ఈ నెలాఖరు వరకు పెంచి నట్లు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మొత్తం 38 రకాల వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామని, కాస్మోటాలజీ, బ్యూటిషియన్, టైలరింగ్ (మహిళలకు మాత్రమే), డ్రోన్, సోలార్, సెల్ టెక్నీషియన్, టూవీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డీటీపీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి కోర్సుల్లో శిక్షణ ఇస్తామని వెల్లడించారు. ఆసక్తి కలిగిన 18నుంచి42 ఏళ్ల మధ్య వయసు నిరుద్యోగులు అర్హులని ,కాస్మోటాలజీ కోర్సుకు విద్యార్హత అవసరం లేదని, ఇతర కోర్సు లకు డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలనిఒక్కో బ్యాచ్ 20 మంది చొప్పున శిక్షణ ఇస్తామని తెలిపారు. దరఖాస్తులను అర్జీ.1 జీవీటీసీ కార్యాలయంలో నేరుగా అందించాలని, ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత యువత యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉరివేసుకొని వ్యక్తి బలవన్మరణం



**మల్యాల, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** మల్యాల మండలం నూకపెల్లి గ్రామానికి చెందిన సైదులు వంశీ (23) తండ్రి రాజయ్య ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మ చేసుకున్నాడు. మృతుడి తండ్రి రాజయ్య బుధవారం ఉదయం 5.30 గంటల సమయంలో వంశీ రూమ్ లో చూసేసరికి ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వాసుకి తరలించారు. మృతుడు వంశీకి 2 సంవత్సరాల క్రితం ఓబులాపూర్ గ్రామానికి చెందిన అమ్మాయితో వివాహమై 1 సంవత్సరం క్రితం విడాకులు అయ్యాయని, విడాకులైనవి అప్పటినుండి వంశీ మనస్థాపం చెంది ఒంటరితనంతో బాధపడుతుండేవాడు తండ్రి రాజయ్య తెలిపాడు. ఈ క్రమంలోనే మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. మృతుడి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు ఎఎస్సై ఆర్ కృష్ణ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి -20:** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో నామినేషన్ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న విడుదలవు తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ ల స్వీకరణ, ఏప్రిల్ 26 న నామినేషన్ ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 లోపు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా చేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేయాల్సిన ఏర్పాట్లపై పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని, నామినేషన్ల సమయంలో పాటించాల్సిన నియమ, నిబంధనలపై ముందస్తుగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ఫారంలు ఆన్ లైన్ లో, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, అభ్యర్థి నూతన ఫోటో, అఫిడవిట్ తో సహా నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని, నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థికి ఎన్నికల కమీషన్ నిబంధనలు, ఎన్నికల ఖర్చు వివరాలు, రేట్ చార్ట్, ఎన్నికల వ్యయ రిజిస్టర్ లు, ఓటరు జాబితా సంబంధించిన పూర్తి సమాచారం అందజేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతిరోజు వచ్చే నామినేషన్ వివరాలు నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించాలని, అభ్యర్థుల యొక్క అఫిడవిట్ ను ఎవరైనా సవాల్ చేస్తూ కౌంటర్ దాఖలు చేస్తే ఆ వివరాలు సైతం నోటీసు బోర్డులో ప్రదర్శించాల్సి ఉంటుందని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థి తన పేరును బ్యాలెట్ పేపర్ పై తెలుగులో తప్పనిసరిగా ఎలా రాయాలో తెలియజేయాలని, అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల క్రమ సంఖ్య ఉండాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సీసీ కెమెరాలు అందుబాటులో ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ అంశంపై రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ముందస్తుగా డ్రై రన్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, అధికారులు మ్యాన్యువల్స్ పూర్తిగా చదవి ఎన్నికల నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎవరికి పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రామగుండం తహసిల్దార్ కుమార స్వామి, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరికలు




**బీరుపూర్, మార్చి 20 (ప్రజాజ్యోతి):** బీరుపూర్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అప్పాల జలంధర్ బిఆర్ఎస్ పార్టీ నుండి చెల్ల వెంకటేష్ మామిడిపల్లి ధనుంజయ్ పులి సతీష్ కలమడుగు రమేష్ చెల్లా నగేష్ మారంపల్లి చంద్రయ్య మైలారపు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కండువ కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వారి వెంట ఎంపీపీ మసర్తి రమేష్, ఏనుగంటి సామ్రాట్ ఉన్నారు.

### ఎమ్మెల్యేను
### సన్మానించిన మత్స్యశాఖ నాయకులు



**కథలాపూర్, మార్చి 20(ప్రజాజ్యోతి):** ఇటీవల రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమైక్య చైర్మన్ గా మెట్టు సాయికుమార్ ను ప్రభుత్వం నియమించడం పట్ల జగిత్యాల ఫిషర్మెన్ కార్యవర్గం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. జగిత్యాల జిల్లా ఫిషర్ మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు తోపార రజనీకాంత్, ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి కల్లెడ గంగాధర్, వెల్గటూర్ మండల అధ్యక్షులు గుమ్ముల వెంకటేష్, కార్యదర్శి గుమ్ముల రాజేష్ పాల్గొన్నారు.

### అంజన్న సేవలో అడిషనల్ జడ్జి కనకదుర్గ



**మల్యాల, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని బుధవారం నిజామాబాద్ అడిషనల్ జడ్జి కనకదుర్గ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వేద పండితులు అర్చకులు ఆమెకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

### ఈటలకు జన్మదిన శుభాకాంక్షలు
### తెలిపిన జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాం శ్యామ్



**జమ్మికుంట మార్చి 20( ప్రజా ,జ్యోతి):** మాజీ మంత్రి రాజేందర్ జన్మదిన సందర్భంగా షామీర్పేట్ లోని ఆయన నివాసంలో జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యామ్ కలిసి శు భాకాంక్షలు తెలిపారు...రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ నుండి అత్యధిక మెజార్టీ తో ఈటల రాజేందర్ గెలుపు తత్యం అవుతుందని ముందస్తు శు భాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబల్లి సంపత్ రావు, జమ్మికుంట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎర్రంరాజు సురేందర్ రాజ్,ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి,ఇనగాల రత్నాకర్, బొంతల అమరేందర్, జక్కుల రమేష్, బుర్ర కరుణాకర్ అరవింద్ దేశని రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు..

### రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం



**జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 20:** రామ గుండం నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులచే తహసిల్దార్ రామగుండం కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఓటర్ నమోదు, మార్పులు చేర్పులు, బి.ఎల్. ఓల ఇంటి-ఇంటి సర్వే, నూతన ఓటర్ కార్డుల పంపిణి ఇట్టి అంశాలపై పార్టీ ప్రతినిధులతో చర్చించారు. ఇట్టి కార్యక్రమంలో రామగుండం తహసిల్దార్ కుమారస్వామి, అంతర్గాం తహసిల్దార్ రామ్మోహన్, పాలకుర్తి తహసిల్దార్ జ్యోతి, డిప్యూటీ తహసిల్దార్లు ఎం. తిరుపతి, ఎన్. విజయ్ తదితరులు, పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల పై నోడల్ అధికారి శిక్షణ

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చ్ 20, ప్రజాజ్యోతి:
లోక్ సభ ఎన్నికలు %--% 2024 నకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలు అయినందున జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అల ఆదేశాల మేరకు ఈరోజు సమీకృత జిల్లా అధికారుల కార్యాలయము, భద్రాద్రి కొత్తగూడెం నందు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి సయ్యద్ ఖుర్షీద్ ఆధ్వర్యంలో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం, ఇల్లందు, పినపాక





నియోజకవర్గముల యొక్క అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్సర్వర్లు, అకౌంటింగ్ టీం మరియు వీడియో వ్యూవింగ్ టీం లకు ఈ శిక్షణ కార్యక్రమం నీర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఎఫ్ ఎస్ టి , ఎస్ ఎస్ టి టీంలను ప్రతిరోజూ మానిటరింగ్ చేయాలని, ఎన్నికల వ్యయ%శీ% ఇతరత్రా అంశాలను సునిశితంగా పరిశీలించాలని తెలియచేశారు. ఆ అధికారుల యొక్క విధివిధానాల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి %వీస%.అలీం తో పాటు అన్ని నియోజకవర్గముల అసిస్టెంట్ %వఇజూవఅఞబతీవ% అబ్సర్వర్లు, అకౌంటింగ్ టీం మరియు వీడియో వ్యూవింగ్ టీం వారు హాజరయినారు.

## సొసైటీ చైర్మన్ పై అవిశ్వాసపుకార్లు.

### సోషల్ మీడియాలో చక్కర్లు. చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు.

కారేపల్లి, మార్చి20, ప్రజా జ్యోతి :
సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని విశాల పరపతి సహకార సంఘం సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావుపై అవిశ్వాస తీర్మానం మని కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం మండలంలో చర్చానియాంశమైంది. ఈ విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండడంతో చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు స్పందించి ఆయన మాట్లాడుతూ13 మంది సొసైటీ డైరెక్టర్లలో ఓ ఇద్దరు డైరెక్టర్లు మాత్రమే అవిశ్వాస తీర్మానం అని పుకార్లు పుట్టించడం సరైంది కాదన్నారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉండి సొసైటీలో సేవలందిస్తున్న తనపై కొంతమంది కావాలని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని11మంది డైరెక్టర్లలో ఎవరు



అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా లేరన్నారు.పుకార్లు పుట్టించిన వారికి గుణపాఠం తప్పదు అన్నారు. వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ అనుచరుడిగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉన్న తనకు పార్టీ అండగా ఉందని మండలంలో ఎవరు కూడా ఇలాంటి చెడు ప్రచారాలు నమ్మవద్దని చైర్మన్ దుగ్గినేని పేర్కొన్నారు.

## తల్లాడ ఎస్బిఐ ద్వారా జీరో అకౌంట్ సౌకర్యం

### తల్లాడ సీఎస్పీ నిర్వాహకురాలు నిర్మల

తల్లాడ, మార్చ్ 20 (ప్రజాజ్యోతి న్యూస్):
తల్లాడ మండలంలో పదేళ్లు దాటిన చిన్నారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉచితంగా జీరో అకౌంట్ అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కస్టమర్ సర్వీస్ పాయింట్ నిర్వాహకురాలు సంఘసాని నిర్మల తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈ అకౌంట్ కోసం పిల్లల ఆధార్ కార్డు, తల్లి లేదా తండ్రి ఆధార్ కార్డు, స్టడీ కండక్ట్ జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు అందజేయాలని సూచించారు. 18 ఏళ్లు పైబడిన వారికి కూడా జీరో అకౌంట్ ఇస్తున్నామని, వారు కూడా ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు తెచ్చుకోవాలని వివరించారు. వీటితోపాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లు చేస్తున్నామని తెలిపారు. సురక్ష బీమాకు 20 రూపాయలు, జీవనజ్యోతికి 436 రూపాయలు చెల్లిస్తే వారికి రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అదేవిధంగా సంవత్సరానికి 1000 కట్టుకుంటే ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే మరో 20 లక్షలు వచ్చే అవకాశం ఉందని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



## రాయల నాగేశ్వరరావును సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కూసుమంచి మార్చి 20 ప్రజా జ్యోతి
రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్ రాయలనాగేశ్వరరావు ను బుధవారం కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కలీం, ఎస్.కె నాగుల్ మీరా ,ఎస్.కె. సోం దు మియా , ఎం.డి. మజీద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం పూల బొకేతో సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నిర్భతతో ప్రజాసేవకు అంకితమైన అహర్నిశలు కృషి చేస్తున్న రాయల నాగేశ్వరరావుకు ఈ పదవి దక్కటం హర్షనీయమని అన్నారు.



# జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి : కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 20, ప్రజాజ్యోతి :
జిల్లాలో త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు . బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపిడివో, ఎంపీవో, పంచాయతీ సెక్రటరీలు , ఆర్డ బ్ల్యుఎస్ ఇంజినీర్లతో తాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జలాశ యాల్లో నీటి లభ్యత తగ్గుతున్నందున రాబోయే రోజుల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముందు ముందు ఏ ఏ ప్రాంతాల్లో ఎంత మేర నీటి లభ్యత ఉంటుందో, ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ చేయాలన్నారు. బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ లు చేయాలని, ప్రయివేటు బావులు, నీటి వన రులు లీజుకు తీసుకోనుట చేయాలని అన్నారు. నీటి వనరులు ఉన్న గ్రామాల్లో సరిపోను ఉన్నది లేనిది చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా విషయమై మంజూరు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. బోర్ వెల్ ఆపరేటర్లు అనుమతి లేకుండా ప్రయివేటు బోర్లు వేస్తే వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రొత్త బోర్ల మంజూరు విషయమై



నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆమె అన్నారు. గత సంవ త్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఇలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయా లని అన్నారు. త్రాగునీటి ట్యాంక్ పరిశుభ్రత పూర్తి బాధ్యత పంచాయతీ సెక్రటరీలదే అని ఆమె తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని ఆదేశించారు. జిల్లాలో 350 ఇంకుడు గుంతలు మంజూరు చేసినప్పటికి ఇప్పటివరకు పూర్తి కాకపోవడం పై అసహనము వ్యక్తం చేసారు. వారం రోజులలో అన్ని పూర్తి చేసి



నివేదిక సమర్పించాలి అని ఆమె ఎంపీడీఓ లని ఆదేశించారు.త్రాగునీటి ఎద్దడి కల్గకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, ఇంచార్జ్ డిపిఓ సుధీర్ కుమార్, అన్ని మండలాల మిషన్ భగీరథ డి ఈ లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు మరియు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎల్ బెట్టింగ్ షురూ...!

**-అన్ లైన్ లోనే జోరుగా బెట్టింగ్...?**
**-ప్రధాన అడ్డాలలో గుట్టుగా సాగనున్న బెట్టింగ్**
**-ఐపీఎల్ బెట్టింగ్ లకు కళ్లెం వేసేనా..?**
**ఇండియా వేదికగా ఐపీఎల్**
**రేపటి నుంచి ప్రారంభం..**
**74 మ్యాచ్ లు**



ఇల్లందు, మార్చి 20, ప్రజాజ్యోతి:
రేపటి నుంచి ఐపీఎల్ సీజన్ ప్రారంభం కానుంది. యువతతో పాటు మిగిలిన వారికి క్రికెట్ మోజు వల్ల బెట్టింగ్ కు దారి తీస్తుంది. రూ.1000 నుంచి రూ. లక్షల్లో బెట్టింగులు పెడుతుంటారు. జిల్లాలో ప్రధాన ప్రాంతాలతో పాటు ఇల్లందు లోని కొత్త బస్టాండ్, గోవింద్ సెంటర్, 24 ఏరియా, 21పిట్, స్టేషన్ బస్తి, బుగ్గ వాగు ఏరియా, కూరగాయల మార్కెట్, సీతారామ టాకీస్ ఏరియా, జగదాంబ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా, జేకే కాలనీ, కరెంట్ ఆఫీస్ ఏరియాలలో జోరుగా బెట్టింగ్ లు నడిచే అవకాశాలు ఉన్నాయని సమాచారం. క్రికెట్ బెట్టింగ్, చెడు వ్యాసనాలకు బానిసలై డబ్బుల కోసం యువత చెడు మార్గాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును జైలు పాలు చేసుకున్న సంఘటనలు లేకపోలేదు. క్రికెట్ ను టైమ్ పాస్ గా చేస్తూ ఉండగా ప్రస్తుతం ఐపీఎల్ వల్ల వ్యసనంగా మారిందనే చెప్పొచ్చు. ఐపీఎల్ ప్రారంభం నుంచి ఫైనల్ మ్యాచ్ వరకు జోరుగా బెట్టింగులు కొనసాగుతాయి. రేపటి నుంచి ప్రారంభమైన ఐపీఎల్ లో సుమారుగా 74 మ్యాచ్ లతో కొనసాగనున్నది. ఈ సీజన్ ఐపీఎల్ లో 10 జట్లు పోటీ పడనున్నాయి. బెట్టింగ్ లకు పాల్పడే వారిని అరెస్ట్ చేసిన ఘటనలు ఉన్న నేపథ్యంలో బెట్టింగ్ రాయుళ్లు రహస్యంగా ఫోన్లలో మాట్లాడి ఆన్ లైన్ ద్వారానే లావాదేవీలు చేస్తారని సమాచారం. కొన్ని ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని బెట్టింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఒకవేళ ఆ ప్రదేశం ఎవరికైనా తెలిసినట్లు అనుమానం వస్తే వేరే ప్రాంతానికి మార్చడం జరుగుతుందని తెలుస్తుంది. మ్యాచ్ జరిగే గంట ముందు నుంచి ఫోన్ లలో కానీ, ఒక ప్రదేశానికి చేరుకొని ఏ జట్టుపై బెట్టింగ్ చేస్తారోనని నిర్ణయించుకుంటారు. అంతే కాకుండా ఒక ఓవర్ లో ఎన్ని ఫోర్లు, సిక్స్ లు, వికెట్స్ పడతాయో కూడా బెట్టింగ్ నిర్వహించడం గమనార్హం. అంతే కాకుండా గతంలో బెట్టింగులు నిర్వహించిన వారే తప్ప కొత్త వారు వస్తే అలాంటిది ఏమి లేదని చెప్పడం విశేషం. పాత వారితో కలిసి వస్తే అంగీకరించడం జరుగుతున్నట్లు తెలుస్తుంది. బెట్టింగ్ లకు పాల్పడే వారు వారి స్థాయిని మించి బెట్టింగ్ లకు పాల్పడుతున్నారని తెలుస్తుంది. పోలీస్ అధికారులు ప్రధాన ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేసి ఐపీఎల్ బెట్టింగులు నిర్వహిస్తున్న వారిపై, బెట్టింగ్ రాయుళ్లను కట్టడి చేయకపోతే జీవితాలు నాశనం అయ్యే ప్రమాదం లేకపోలేదు.

ఐపీఎల్ బెట్టింగ్ పై ప్రత్యేక నిఘా: టి. కరుణాకర్.. సిఐ.. ఇల్లందు



ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎక్కడైనా బెట్టింగ్ కు పాల్పడినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది. బెట్టింగ్ ల వల్ల జీవితం నాశనం అయ్యే ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు యువత నడవడికలపై శ్రద్ధ వహించాలి.

# మద్యం షాపులు లూటీ

### -అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆగ్రహించిన ప్రజలు

**-ఎవరి అండదండలు ఉన్నాయా**
**-విచారణ చేపట్టిన ఇల్లందు డీఎస్పి**
**-ఫిర్యాదు చేసిన వైన్ షాపు నిర్వాహకులు**
**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

టేకులపల్లి, మార్చి 20, ప్రజాజ్యోతి:
మండల కేంద్రంలోని మద్యం దుకాణాలపై ప్రజలు బుధవారం మూకుమ్మడిగా లూటీ చేశారు. మండల కేంద్రంలోని వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి ఎమ్మార్పీ కన్నా రూ. 20 నుండి రూ.30లు అధికంగా అమ్ముతున్నారని ఆగ్రహించిన ప్రజలు ఒక్కసారిగా వైన్ షాపులపై దాడి చేశారు. మండల కేంద్రంలో మొత్తం 4 వైన్ షాపులు ఉండగా మూడు షాపులపై దాడి చేసి మద్యాన్ని ఎత్తుకెళ్లారు. సుమారు రూ. 18 నుంచి రూ. 22 లక్షల మద్యం లూటీ అయినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. అసలు దుకాణదారులు మద్యాన్ని బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ వైన్ షాపులలో సరైన బ్రాండ్ ఉంచకపోవడం, బార్ షాప్ లో లేని బ్రాండ్లు బెల్ట్ షాప్ లో అమ్మకానికి ఉండడం వల్ల ప్రజలు తమ జేబుకు చిల్లు పడుతుందని, ఎన్నిసార్లు వైన్ షాప్ యజమానులను ప్రశ్నించినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇక ఓపిక లేక ప్రజలు ఆగ్రహించారు. దింతో ఒక్కసారిగా మద్యం దుకాణాలపై దాడి చేసి మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లారు. వీరిలో మహిళలు కూడా ఉండడం విశేషం. దర్జాగా సంచులలో, ద్విచక్ర వాహనాలూ, ఆటోలలో వచ్చిన కొందరు అందినకాడికి మద్యం బాటిల్స్ ను






దోచుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ మద్యం దుకాణాలు ప్రధాన రహదారిపై ఉండడంతో కొంత సమయం వరకు వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో అక్కడున్న వారికీ ఏమి జరుగుతుందో అర్ధం కాక గందరగోళం నెలకొంది. పలు దుకాణల్లో భారీగా మద్యం తీసుకువెళ్లడం తో వైన్ షాప్ ఖాళీగా దర్శనమిచ్చాయి. ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్ర భాను, ఇల్లందు సీఐ టి. కరుణాకర్, టేకులపల్లి సీఐ తాటి పాముల సురేష్, బోడు ఎస్ఐ శ్రీకాంత్ లు వైన్ షాప్ లను తనిఖీ చేసి వైన్స్ షాపు నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఖురాన్‌తోనే మానసిక ప్రశాంతత

### – ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్

ఖమ్మం, మార్చి, 20 ప్రజా జ్యోతి
పవిత్ర గ్రంథం ఖురాన్ ను చదవడం.. నేర్వడం.. ఆచరించడం.. ద్వారా ప్రతి మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ముఫ్తీ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ అన్నారు. ఎప్పుడైతే మనిషి ప్రశాంతంగా ఆలోచించడం మొదలుపెడతాడో.. అప్పుడు సమాజంలో ఏ సమస్యలు తలెత్తబోవని, తద్వారా



అది మానవాళి వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. నగర శివారు గొల్లగూడెంలోని తాలిముల్ ఇస్లాం మదర్సాలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక తరావీహ్ నమాజ్ ద్వారా తొమ్మిది రోజుల్లోనే ఖురాన్ పఠనం పూర్తి చేశారు. ఈ సందర్భంగా మదర్సాలో జరిగిన ఖత్మే ఖురాన్ వేడుకలో ముఫ్తీ రవూఫ్ ఖాన్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. నేటి తరం పిల్లలు ఖురాన్ ను ప్రేమించడం.. గౌరవించడం గురించి నేర్పాల్సన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని గుర్తు చేశారు. మనిషి తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలంటే విశ్వాసం ఒక్కటే ఆయుధమని ఆయన అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ అల్లా పై విశ్వాసం తో జీవించడం నేర్చుకోవాలన్నారు. ఇస్లాం ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరు.. మరో పది మందికి చేరవేయాలని సూచించారు. తమ పక్కన ఉండే పొరుగువారి ఆకలి ని తీర్చమనే గొప్ప మానవతను చాటి చెప్పిందే ఇస్లాం అన్నారు. అందుకే ఇస్లాం ను ఇతరులు చూసి నేర్చుకునే విధంగా ముస్లింలు ఆచరణ ఉండాలని హితవు పలికారు. అంతకు ముందు జరిగిన ఇఫ్తార్ విందు కు నగర నలుమూలల నుంచి ముస్లింలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## సిపిఎం సీనియర్ నాయకురాలు దొండేటి అనసూయమ్మ కు ఘననివాళి

తిరుమలాయపాలెం, మార్చి 20, ప్రజా జ్యోతి :
సిపిఎం సీనియర్ నాయకురాలు యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు దొండేటి రామచంద్రయ్య సతీమణి దొండేటి అనసూయమ్మ 90 సంవత్సరాలు వృద్ధాప్యంతో బుధవారం మృతి చెందారు మృతి వార్త తెలుసుకున్న సిపిఎం



జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్ర శ్రీకాంత్, సిపిఎం రాష్ట్ర నాయకురాలు బుగ్గ వీటి సరళ, బండి రమేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు రాయల చంద్రశేఖర్, కమ్మ కోమటి నాగేశ్వరరావు, అనసూయమ్మ భౌతికయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు దొండేటి రామచంద్రయ్య సతీమణి సిపిఎం నాయకురాలు దొండేటి అనసూయమ్మ సంతాప సభ జరిగింది ఈ సభ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అధ్యక్షతన జరిగింది ఈ సంతాప సభలో ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ దొండేటి రామచంద్రయ్య, అనసూయమ్మ తన పుట్టిన దగ్గరనుంచి చనిపోయేంతవరకు వామపక్ష ఉద్యమాలకు పుట్టినిల్లుగా ఉంటూ ఆర్గనైజర్లను నాయకులను ఎంతోమందిని తయారు చేశారని వారి కుటుంబం వామపక్ష ఉద్యమానికి అండగా నిలిచారని ఎంతోమంది నాయకులని తయారు చేసినటువంటి దొండేటి అనసూయమ్మ మృతి చెందటం బాధాకరమని ఆమె లేని లోటు పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కమిటీ తరపున నివాళులర్పిస్తున్నామని ఆయన అన్నారు సిపిఎం పార్టీకి అనేక సందర్భాల్లో ఆర్థికంగా అన్ని రకాలుగా ఆదుకొని ఉద్యమానికి సహకరించారని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, బుగ్గవీటి సరళ, బండి రమేష్, షేక్ బషీరుద్దీన్, కొమ్ము శ్రీను తుళ్లూరు నాగేశ్వరరావు, దొండేటి ఆనందరావు, పప్పుల ప్రసాద్, పద్మనాభల సుధాకర్, పప్పుల ఉపేందర్, నాగటి సురేష్, దొండేటి నిర్మల్ రావు, గౌతమి విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు, యుటిఎఫ్ నాయకులు దొండేటి శ్రీనివాసరావు, దొండేటి సుగుణమ్మ, ప్రముఖ న్యాయవాది కల్లూరి శరత్ రెడ్డి, బత్తుల లెనిన్, అబ్దుల్ మియా తదితరులు పాల్గొన్నారు.

## న్యాయబద్ధమైన ఎన్నికల నిర్వహణకు తమ వంతు సహకారం అందించాలి జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మార్చి 20 ప్రజా జ్యోతి
జిల్లాలో స్వేచ్ఛ, న్యాయబద్ద ఎన్నికల నిర్వహణకు తమ వంతు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, ఎక్సైజ్, వ్యయ నియంత్రణ కమిటీతో ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం, ప్రలోభాల జప్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాలను నియంత్రించడానికి పటిష్ట




చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకర్లు పెద్ద మొత్తంలో లావాదేవీలు, బల్క్ లావాదేవీలు, ఒకటి కంటే ఎక్కువ సంఖ్యలో డిజిటల్ లావాదేవీల రోజువారి నివేదిక సమర్పించాలన్నారు. డబ్బు రవాణా విషయమై అన్ని బ్యాంకుల బ్రాంచీలు క్యూఆర్ కోడ్ జనరేట్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టిలలో సీజ్ అయిన వాటికి వెంటనే ఎఫ్ఐఆర్ అయ్యేలా చూడాలన్నారు. బ్యాంకుల్లో పొలిటికల్ మెసేజ్ లు, రాజకీయ నాయకుల ఫోటోలు ఉంటే వెంటనే తొలగించాలన్నారు. పెట్రోల్ పంప్, గోల్డ్ జ్యూవెల్లరీ యజమానులు రోజువారి నగదు లావాదేవీలు, ఎంత నగదు, ఎవరి ద్వారా వెళుతుందో వివరాలు ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో రూ. 1,69,904 విలువ చేసే మద్యం సీజ్ చేసినట్లు, 21 బెల్ట్ షాపులను సీజ్ చేసి, కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, బ్యాంకర్లు, ఐటి అధికారులు, జిఎస్టీ అధికారులు, పెట్రోల్ పంప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు భూటాన్‌లో ప్రధాని మోడీ పర్యటన

### ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ

న్యూఢిల్లీ,మార్చి20: దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరగుతున్న ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. రెండు రోజుల టూర్ ఖరారైంది. మార్చి 21, 22 తేదీల్లో ప్రధాని మోడీ భూటాన్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. మోడీ మార్చి 21, 22న రెండ్రోజుల పాటు భూటాన్‌లో పర్యటించనున్నారు. ఇరు దేశాల మధ్య సుదీర్ఘ కాలం నుంచి సన్నిహిత సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మోడీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి సమావేశం జరగనుంది. పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ.. భూటాన్ రాజు హిస్ మెజెస్టి జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్‌ను కలవనున్నారు. ఈ సందర్భంగా



ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. అలాగే భూటాన్ ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్గేతో కూడా భేటీ అయి మోడీ చర్చలు జరపనున్నారు. ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా ముందుకు సాగనున్నారు. ఇదిలా ఉంటే భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే జనవరిలో రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తన మొదటి విదేశీ పర్యటనలో భాగంగా గత వారం ఐదు రోజుల పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. టోబ్గే మార్చి 14న ఢిల్లీలో మోడీతో సమావేశమయ్యారు, ఈ సమయంలో భూటాన్‌ను సందర్శించాల్సిందిగా మోడీని ఆహ్వానించారు. ఈ ఏడాది జనవరిలో రెండోసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత టోబ్గే విదేశీ పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. భారతదేశం–భూటాన్ మధ్య ప్రత్యేక భాగస్వామ్యానికి సంబంధించిన వివిధ అంశాలపై దృష్టి సారిస్తూ ప్రధాని మోడీతో చర్చలు జరిపారు. ఇదిలా ఉంటే దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా ప్రధాని మోడీ దేశ వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఎన్డీఏకి 400 సీట్లు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం మోడీ దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. తొలి విడతలో దక్షిణాది రాష్ట్రాల్లోనూ పోలింగ్ జరగనుంది. దీంతో ఆయన సౌతిండియాపై దృష్టి పెట్టారు.

## రాహుల్ ‘శక్తి’ వ్యాఖ్యలపై ఈసీకి బీజేపీ ఫిర్యాదు

న్యూఢిల్లీ,మార్చి20: ఇటీవల ముంబై వేదికగా జరిగిన ‘భారత్ జోడో న్యాయ్ యాత్ర’ ముగింపు కార్యక్రమంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఇండియా కూటమి నేతలు హాజరైన ఈ మెగా ఈవెంట్‌లో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల(ఈవీఎం)లపై కాంగ్రెస్ నేత రాహుల్




గాంధీ ‘శక్తి’ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్‌కు బుధవారం బీజేపీ ఫిర్యాదు చేసింది. ఫిబ్రవరి 17న ముంబైలో జరిగిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. “హిందూ మతంలో శక్తి అనే పదం ఉంది. మేము ఒక శక్తికి వ్యతిరేకంగా పోరాడుతున్నాము” అని వ్యాఖ్యలు చేశారు. “శక్తి ఏంటంటే.. ఈవీఎంలో రాజుగారి ఆత్మ ఉంది. రాజు ఆత్మ ఈవీఎంలతో పాటు దేశంలోని ప్రతీ సంస్థలో ఈడీ, సీబీఐ, ఐటీలో ఉంది” ఈవీఎంలు లేకుండా ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల్లో గెలవలేరని కాంగ్రెస్ నేత ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. కాంగ్రెస్, ఇండియా కూటమికి హిందువులు, హిందూ ధర్మం అన్నా లెక్కలేదని, వారు హిందువులను అవమానించేందు ఎలాంటి అవకాశాన్ని కూడా వదలడం లేదని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. నిన్న తమిళనాడులో పర్యటించిన ఆయన డీఎంకే, కాంగ్రెస్ పార్టీలపై విరుచుకుపడ్డారు. మధుర మీనాక్షి, కంచి కామాక్షి తమిళనాడులో శక్తి స్వరూపాలని, శక్తిని ధ్వంసం చేస్తామని కాంగ్రెస్, డీఎంకే కూటమి అంటున్నాయని, హిందూ మతంలో శక్తి అంటే మాతాశక్తి, నారీ శక్తి అని ప్రధాని అన్నారు. ఇండి కూటమి మహిళల విషయంలో ఎలా ప్రవర్తిస్తున్నారో అందరూ చూస్తున్నారని ఆయన అన్నారు. మహిళల పట్ల ఇండియా కూటమి వ్యవహరించే శైలికి మీ అందరూ సాక్ష్యమని, రాష్ట్ర మాజీ సీఎం జయలలిత జీవించి ఉన్నప్పుడు డీఎంకే నాయకులు ఆమెతో ఎలా ప్రవర్తించారో అందరీ తెలుసని, ఇది డీఎంకే అసలు రూపమని ఆయన అన్నారు. డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు నాణేనికి రెండు వైపులని ప్రధాని ఆరోపించారు.

## కేంద్ర మంత్రి పశుపతి కుమార్ రాజీనామా..!

న్యూఢిల్లీ,మార్చి20: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీజేపీలో బిగ్ షాక్ తగిలింది. బిహార్ లో లోక్ సభ ఎన్నికల్లో సీట్ల పంపకం విషయంలో తమకు అన్యాయం జరిగిందంటూ.. రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు పశుపతి కుమార్ పరాస్ తన కేంద్ర మంత్రి పదవికి ఆయన రాజీనామా చేశారు. పశు పతి కుమార్ పరాస్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదం తెలిపారు. ఆయితే ఆయన రాజీనామాతో ఖాళీగా మారిన కేంద్ర మంత్రి పదవీ బాధ్యతలను.. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఎన్డీయే కూటమి నుంచి వైదొలిగి పరాస్.. త్వరలోనే విపక్ష ఆర్జేడీ కూటమిలో చేరనున్నట్లు సమాచారం. లోక్ సభ ఎన్నికల వేళ బిహార్ లో బీజేపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు పశుపతి కుమార్ పరాస్ ఎన్డీయే కూటమి నుంచి ఓదొలుతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం తన కేంద్ర మంత్రి పదవికి కూడా రాజీనామా చేస్తూ.. రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. పరాస్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదం తెలిపారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుకు పరాస్ మంత్రిత్వ శాఖ బాధ్యతలను అధనంగా అప్పగిస్తున్నట్లు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఎన్డీయే కూటమి నుంచి బయటకు వచ్చిన పశుపతి పరాస్ త్వరలోనే ఆర్జేడీ కూటమిలో చేరి హాజీపూర్ నుంచి చిరాగ్ పై పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. పొత్తులో భాగంగా బిహార్ లో ఎన్డీయే కూటమి చిరాగా పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్జేపీ (రాంవిలాస్) పార్టీకి 5 సీట్లు కేటాయించింది. దీనిపై పశుపతి ఆసంతృప్తిని వ్యక్తం చేశారు. బీహార్ లో తమకు 5 ఎంపీ సీట్లు ఉన్నాసరే పొత్తులో భాగంగా తమకు బీజేపీ ఒక్కసీటు ఇవ్వకుండా పక్కన పెట్టిందని.. దాని కారణంగానే తాను కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ప్రధాని మోదీ ఓ గొప్ప నేత అని తాను ఎప్పుడూ.. మోదీకి రుణపడి ఉంటానన్నారు. అయితే ప్రస్తుతం పశుపతి పరాస్ ఎన్డీయే కూటమినుంచి బయటకు రావడంతో.. ఆయన బిహార్ ప్రతిపక్ష కూటమి అయిన ఆర్జేడీలో చేరాలనుకుంటే.. మేము స్వాగతం చెప్పడానికి రెడీగా ఉన్నామని ఆ పార్టీ నేత తేజ్ ప్రతాప్ యాదవ్ అన్నారు.

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మోడీ అభినందనలు

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది. ప్రధాని మోడీ తన ఎక్స్ అకౌంట్లో ఇందుకు సంబంధించిన పోస్ట్ చేశారు. ’రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడాను. రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికైనందుకు అభినంద నలు తెలియ జేశాను. రాబోయే రోజుల్లో భారత్–రష్యా ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు కలిసి పనిచేయడానికి నిర్ణయించాం’ అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికలలో పుతిన్ అద్భుతమైన విజయం సాధించారు. 70 శాతం ఎలక్టోరల్ ప్రొటోకాల్‌ల ప్రాసెసింగ్ ఆధారంగా అత్యధికంగా 87.17 శాతం ఓట్లు సాధించి, పుతిన్ దేశ నాయకుడిగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. రన్నరప్‌గా నిలిచిన కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి నికోలాయ్ ఖరిటోనోవ్ 4.1 శాతం ఓట్లు పొందగా, న్యూ పీపుల్ పార్టీకి చెందిన వ్లాడిస్లావ్ దావన్‌కోవ్ 4.8 శాతంతో మూడో స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌ని ఉపయోగించారు. మొదటిసారిగా దీనిని అమలు చేశారు. ఇకపోతే ఏడాదికిపైగా సాగుతున్న ఉక్రెయిన్ – రష్యా యుద్ధ నేల అధినేతలతో ప్రధాని మోడీ బుధవారం సుదీర్ఘంగా మాట్లాడారు. ఇరు దేశాల మధ్య



యుద్ధం కొనసాగుతున్న సమయంలో తొలుత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్లో మాట్లాడి.. తరువాత ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు వోలోదమిర్ జెలెన్స్కీతో ఫోన్లో సంభాషించారు. పీఎంవో తెలిపిన వివరాల ప్రకారం.. జెలెన్స్కీతో ప్రధాని మోడీ ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతంపై ప్రధానంగా చర్చించినట్లు, ఉక్రెయిన్ – రష్యా యుద్ధాన్ని ఆపి దౌత్య చర్చలకు రావాలని మోడీ కోరినట్లు తెలుస్తోంది. శాంతియుత చర్చల కోసం భారత్ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ ప్రజలకు భారత్ చేస్తున్న మానవతా సాయాన్ని అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రశంసించారు. ఇరు దేశాలు ఎప్పటికీ పరస్పర సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. 2023 మేలో జపాన్‌లోని హిరోషిమాలో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ప్రధాని మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడిని కలిశారు. ఉక్రెయిన్ – రష్యా యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరువురు నేతలు వ్యక్తిగతంగా భేటీ కావడం అదే తొలిసారి. జెలెన్స్కీకి ఫోన్ చేసే కంటే ముందే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోడీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.

## రైతులంటే మీకెందుకింత చిన్నచూపు



మొదటిపేజీ తరువాయి..

శ్రామికులపై కనికరం లేదా? సీట్లు, ఓట్ల పంచాయితీ తప్ప.. అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా అంటూ విమర్శలు సంధించారు. ప్రజాపాలన అంటే 24/7 ఫక్తు రాజకీయమేనా? పార్టీ ఫిరాయింపులపై ఉన్న



దృష్టి.. పంటనష్టంపై లేదెందుకు? దెబ్బతిన్న పంటలను పరిశీలించే తీరిక లేదా? హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొడుతున్న మీకు.. రైతుల సమస్యలు వినే ఓపిక లేదా? ఇంతకాలం పచ్చని పైర్లు ఎండుతున్నా.. సాగునీరు ఇవ్వడం చేతకాలేదు. ఇప్పుడు నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలన్న మనసు రావడం లేదా? అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై భారాస పోరాడుతూనే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ. 10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలన్నారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ. 2500 నుంచి రూ. 3000 మధ్య ఇస్తే సరిపోతాయని నిర్ణయించాం. కానీ కేసీఆర్ రైతు పక్షపాతి కాబట్టి.. రైతులకు మించి ఏం ఉండదని ఎకరానికి రూ. 10 వేల నష్ట పరిహారం ఇచ్చారు అని నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆ రోజు ఇదే రేవంత్ రెడ్డి, మిగతా కాంగ్రెస్ నాయకులు ఏం మాట్లాడారు..? పంట నష్టపోయిన రైతులకు రూ. 10 వేలు దేనికి సరిపోతాయి. రైతులకు ఏమైనా భిక్షం వేస్తున్నారా..? అని మాట్లాడారు. ఇప్పుడు ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి, పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ. 10 వేలు కాంగ్రెస్ పార్టీ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. మీ చర్యల వల్ల, కరెంట్.. నీళ్లు ఇవ్వక ఎండిపోయిన పంటలు ఎన్ని ఉన్నాయో లెక్కలు తీయాలి. అలాంటి రైతులకు కూడా రూ. 10 వేలు ఇచ్చేందుకు ప్రత్యేక జీవో తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండున్నర కోట్ల మంది సేద్యాన్ని నమ్ముకొని బతుకుతున్నారు. వారందరినీ ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రపంచంలోని సంపన్న దేశం అమెరికా నుంచి పేద దేశాల వరకు అప్పులు అనేది ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలో భాగం. అప్పులు చేసి సంపదను సృష్టిస్తారు. వారు అలా ఎకానమిని పెంచుకుంటారు. అప్పులు ఏదో కేసీఆర్ తన ఇంటి కోసం చేసినట్టు నీచంగా, చులకనగా మాట్లాడారు కాంగ్రెస్ నేతలు. కేసీఆర్ అప్పులు చేశాడు అని దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు 100 రోజుల్లోనే రూ. 16,400 కోట్లు ఎలా అప్పు చేశారు. ఏదైనా మాట్లాడే ముందు స్పృహతో మాట్లాడాలని రేవంత్‌కు నిరంజన్ రెడ్డి సూచించారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో వసూళ్లు, దందాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపడ్డారు. సీఎం స్థాయి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు వసూళ్లకు పాల్పడుతూ ఢిల్లీకి మూటలు పంపుతున్నారని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.

బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గర్‌పల్లి గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద రెండు లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు ఏడుస్తుంటే ఏ ఒక్క మంత్రికి, ఎమ్మెల్యేలకు సోయలేదన్నారు. రెండు తడులు నీళ్లు అందిస్తే పంటలు గట్టెక్కేవి, కానీ, జిల్లా మంత్రులకు ఆ ఆలోచన లేదన్నారు. రైస్ మిల్లర్లను, క్రషర్ ఓనర్లను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. జిల్లా మంత్రులు ఇసుక దందాలో తలమునకులయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతవరకు ప్రభుత్వ పరంగా ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించలేదని మండిపడ్డారు. కింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## నేను బలమైన సీఎంని..

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. శివమొగ్గలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు సిద్ధరామయ్య ప్రతిస్పందించారు. “ దోపిడిలో భాగస్వామ్యం కావడానికి కర్ణాటకలో పోటీ నెలకొంది. సీఎం–ఇన్–వెయిటింగ్, కాబోయే సీఎం ఆశావహులు, సూపర్



సీఎం, షాడో సీఎం ఇలా కాంగ్రెస్‌లో ఉన్నారు. చాలా మంది సీఎంల నడుమ ఢిల్లీలో కలెక్షన్ మినిస్టర్ ఉన్నారు” అంటూ కాంగ్రెస్ అధిష్టానంపై, కర్ణాటక ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.దీనికి ప్రతిస్పందనగా సిద్ధరామయ్య ఎక్స్ వేదిక ప్రధాని మోడీపై విమర్శలు చేశారు. “తిరుగుబాటు నాయకుడు ఈశ్వరప్పపై చర్యలు తీసుకోలేని బలహీన ప్రధాని అని, ప్రియమైన ప్రధాని నరేంద్ర మోదీ గారు, కాంగ్రెస్ పార్టీలో సూపర్ సీఎంలు, షాడో సీఎంలు ఉన్నారని మీరు చెప్పారు! మాకు సూపర్ లేదు, షాడో లేదు, ఒకే సీఎం ఉన్నారు. అది స్ట్రాంగ్ సీఎం, నేను మీలా వీక్ పీఎంని కాదు.” అంటూ ట్వీట్ చేశారు. “మీరు మిమ్మల్ని 56 అంగుళాల ఛాతి ఉన్న వ్యక్తిగా అభివర్ణించుకుంటారు. మీ అభిమానులు మిమ్మల్ని విశ్వగురు అని కొనియాడుతున్నారు. కానీ మిమ్మల్ని మీరు మళ్లీ మళ్లీ “వీక్ పీఎం”గా చూపిస్తున్నారు” అంటూ విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్ప ఒకప్పుడు ఆయన నాయకత్వంపై తిరుగుబాటు చేశారని, దుర్భాషలాడారని ముఖ్యమంత్రి అన్నారు. అలాంటి వారి కాళ్లపై పడి, వారి మళ్లీ పార్టీలోకి తీసుకొచ్చి ర్యాలీలు నిర్వహించి, మిమ్మల్ని మీరు బలహీన ప్రధానిగా చూపించలేదా..? అని సిద్ధరామయ్య ప్రశ్నించారు. కర్ణాటకలో మీ నాయకత్వంపై అరడజను మంది నాయకులు తిరుగుబాటు చేశారని, టిక్కెట్ల దొరక్క బీజేపీ నేతలు ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ వీధిన పడ్డారని సీఎం ఎద్దేవా చేశారు. శివమొగ్గలో మోడీ బహిరంగ సభ నిర్వహిస్తున్న సమయంలో అక్కడే ఉన్న ఈశ్వరప్ప ఇంటికి ఎందుకు వెళ్లలేదని అన్నారు. ఈశ్వరప్ప నిరంతరం బీజేపీ నాయకత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోలేని వారిని వీక్ పీఎం కాకుంటే ఇంకేమంటారు అని సిద్ధరామయ్య ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉందని, సీఎం పదవికి అర్హులైన చాలా మంది నాయకులు ఉన్నారని, బీజేపీలో ప్రధాని అయ్యే అర్హత ఉన్న ఒక్క నాయకుడు కూడా లేదని విమర్శించారు.

## కాంగ్రెస్‌తో టచ్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

మొదటిపేజీ తరువాయి..

మరికొందరెమో బీఆర్ఎస్ఎల్పీ విలీనం అవుతుందని సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సీఎల్పీని విలీనం చేసిన సంగతి తమకు లేదని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అందరికీ అందుబాటులో ఉంటారని, ప్రజా సంక్షేమమే తమకు ముఖ్యం అని బీర్ల ఐలయ్య వివరించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా సీఎం రేవంత్



తెలిసిందే. అందుకు కౌంటర్‌గా సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేయబోతున్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీతో 26 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఎమ్మెల్యేలు తమ పార్టీ నేతలతో చర్చలు జరిపారని, రేపో, మాపో చేరడం ఖాయం అని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతోన్న ప్రజాపాలనకు ఆకర్షితులై ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేయాల్సిన అవసరం రెడ్డి అందుబాటులో ఉంటారని వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 64 మంది సభ్యులు ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 39 మంది సభ్యులు ఉన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదంలో చనిపోయిన సంగతి తెలిసిందే. ఆ స్థానానికి మే 13వ తేదీన ఉప ఎన్నిక జరగనుంది. బీఆర్ఎస్ 38 మంది సభ్యుల్లో 26 నుంచి 30 మంది సభ్యులు తమతో టచ్‌లో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. వీరంతా కాంగ్రెస్ గూటికఇ వస్తారని అంటున్నారు. ఇప్పటికే దనాం నాగేందర్ చేరిపోయారు. మిగతావారు కూడా క్యూకడతారని అంటున్నారు.

## ఘణంగా 31 వ సిఎంఆర్ షా పింగ్ మాల్ స్టోర్ ప్రారంభం

హైదరాబాద్ మార్చి 20, (ప్రజా జ్యోతి)

తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ అయిన సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ ను హైదరాబాద్ లోని హెచ్.పి. పె ట్రోలు బంకు ప్రక్కన భెల్ సర్కి ల్లో నేడు ఉ॥ 10:19 గం.కు వైద్య ఆరోగ్య, సైన్స్ %ుఁ% టెక్నాల జీ శాఖ మంత్రి





దామోదర రాజ నరసింహ చేతు ల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథు లుగా చైర్మన్ ఎంబిసి కార్పొరే షన్, తెలంగాణ టిపిసిసి జన రల్ సెక్రటరీ సి. జైపాల్ రెడ్డి, ప టాన్చెరు నియోజకవర్గ ఇం చా ర్జి కట్టా శ్రీనివాస్ గౌడ్, ల్యాండ్ లార్డ్ నదీం ఉల్లా ఖాన్ తది త. రులు పాల్గొన్నారు. మొదట వజ్రం కన్స్ ట్రక్షన్స్ చైర్మన్ కోల ఆంజనేయులు ప్రారంభం చేశారు. సి.ఎం.ఆర్. ఫౌండర్ %ుఁ% చైర్మన్ మావూరి వెంకటరమణ గారు మాట్లాడుతూ తమ సం స్థను గత 40 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలుపుతూ మాయొక్క 31వ షోరూమును %దీఎజూ%లో ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందన్నారు. సి.ఎం.ఆర్. లో షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా ఉంటుందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్నిరకాల వేడుకలకు సి.ఎం.ఆర్. తగు విధంగా అన్ని మోడల్స్లో కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించటం సి.ఎం.ఆర్. ప్రత్యేకత అన్నారు. తమ సొం త మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సి.ఎం.ఆర్. అందిస్తుందన్నారు. సి.ఎం.ఆర్. మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడు తూ తన 31వ షోరూమును భెల్ లో ప్రారంభించటం చాలా ఆనందంగా ఉందన్నారు. సి.ఎం.ఆర్. అంటే ది వన్ స్టాప్ షాప్ అంటే ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల వెరైటీలు, డిజైన్స్







లభిస్తాయ న్నారు. తమ వద్ద అందరికీ అందుబాటు ధరలలో లక్షలలో డిజైన్లు వేలల్లో వెరైటీలు లభిస్తాయన్నారు. సినీ హీరో రామ్ పోతినేని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు, సి.ఎం.ఆర్. గత 40 సంవత్సరాలుగా వస్త్ర వ్యాపార రంగంలో క్వాలిటీకి, డిజైన్స్కు ప్రత్యేకతగా నిలుస్తూ తెలుగురాష్ట్రాలలో అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. సిఎంఆర్ అంటే కుటుంబమంతటికీ మెచ్చే కంప్లీట్ ఫ్యామిలీ షాపింగ్ మాల్ అని చెప్పారు, అభిమానులతో సెల్ఫీలు తీసుకుని ఫ్యాన్స్లో ఉత్సాహాన్ని నింపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967